సంపుటి 48 సంచిక 127 మే 2020

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



బుద్ధం శరణంగచ్ఛామి

# విషయ సూచిక

**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి**......1

సెక్రటరీ రిపోర్ట్ **– వాణి మోటమఱ్ఱి** ......2

## శీర్షికలు

శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు......4

ఆయుర్వేదం-కరోనా వ్యాధి – వి.ఎల్. ఎస్. శాస్త్రి ......7

లేజీ ఇంటర్నేషనల్ - పెయ్యేటి రంగారావు ......11

కరోనా కరుణ - కొంచాడ మల్లికేశ్వరరావు......13

సరసి కార్టూన్స్ - సరసి ......14

రోగం తాళం - సరసి ......15

భైరవీయం - పెయ్యేటి శ్రీదేవి......18

ఈ మాసపు ప్రశ్నావళి ......23

అమ్మ - రాచకొండ మల్లికార్జునరావు......25

సంగీతనాదామృతం - పద్మ మల్లెల ......30

యుద్ధం – పై.రామకృష్ణారావు...... ......33

పాట నేర్చుకుందామా / పాడుకుందామా ......37

మహానటుడు ......39

బాలవాహిని ......40

అమరభ్రమరావతి - చిట్టెన్ రాజు వంగూరి ......46

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయ్!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

## సంపాదకీయం

తెలుగువారందరికీ శుభాభివందనాలతో మే నెలవాహిని మాసపత్రిక మీకు అందిస్తున్నాము. ఈ మాసంలో బుద్ధపూర్ణిమ సందర్భంగా శాంతి ప్రబోధనలు మానవజాతికి అందించిన గౌతమబుద్ధుని ముఖచిత్రం గా ఇస్తున్నాము.

నవ్వు నాలుగువిధాలా ఆరోగ్యకరము అనే చెప్పాలి. అందుకే వాహినిలో 'సరసి'గారి సరసమైన కార్టూన్స్, కష్టంలో కూడా నవ్వుకోగలగడమే ఆనందకరం అని భావిస్తూ హాస్య కథలు మా పాఠకులకు అందిస్తున్నాము. కరోనా కష్టకాలంలో సందర్భానుసారంగా ఉపయోగకరమైన వ్యాసం ఆయుర్వేద వైద్య నిపుణులు శ్రీ వృద్ధుల లక్ష్మీనరసింహ శాస్త్రిగారు అందించారు.

ఎటువంటి పరిస్థితిలో ఉన్న అమృతతుల్యమైన వాక్కులు మనస్సుకు ఊరటనిస్తాయి. ఆ మాటలు తూటాల వంటివి కూడా. వాడే పదాలను బట్టి మనిషికి వేదన కలగచేసి మనశ్శాంతిని దూరం చేస్తాయి. మాటలు సమర్ధవంతంగా వాడుకోవడంలోనే మనిషి వ్యక్తిత్వం దాగి ఉంది. అదే వారిని మహోన్నతునిగా చేస్తుంది.

భావాలను వ్యక్తపరుచుకునే అపురూపమైన అవకాశం మానవజీవితాకే సాధ్యం. ఎవరికి నచ్చిన రీతిలో వారు మనస్సు స్పందిచినపుడు కథలు, కవితలు, వ్యాసాలు, చిత్రాలు మరెన్నో విధాలుగా సృజనాత్మకతను వ్యక్తపరుచుకోవచ్చును.

తెలుగువారి మాసపత్రిక 'వాహిని' మాధ్యమం మీకు ఎప్పుడూ ప్రోత్సాహాన్ని ఇవ్వడంలో ముందుంటుంది అని గుర్తుంచుకోండి.

త్వరలోనే కరోనా కట్టడి నిబంధనలు సడలించాలని ప్రపంచంలోని నేతలంతా యోచన చేస్తున్నారు. కరోనా వైరస్ కి వ్యాక్సిన్ పరిశోధనలు విజయవంతమై మళ్ళీ మంచిరోజులు వేగంగా రావాలని కోరుకుంటూ.....

**మీ శ్రేయోభిలాషి**

**విజయ గొల్లపూడి**

**0438293687**


**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమఱ్ఱి
0418 184 111


ట్రేసరర్:మూర్తి ఓలేటి
0402 137 475



కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : సారధి మోటమఱ్ఱి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నెలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్



శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్షియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear STA Members and friends,
నమస్కారం. మీరు మీ కుటుంబ సభ్యులందరూ బాగున్నారా? I want to focus on two topics in this month's report.

✔ Multicultural NSW is offering fully funded scholarships to study an online skill set course through RMIT University to become a Recognised Practicing Interpreter for people from new and emerging communities, or languages where there is a critical need. The program is offered to people who meet the eligibility criteria and speak one of the many listed languages where Telugu is included. Course graduates will be eligible to become Recognised Practicing Interpreters with the National Accreditation Authority for Translators and Interpreters (NAATI), and will gain employment on the Multicultural NSW Interpreter Panel. Due to the circumstances caused by COVID-19, the NSW Interpreter Scholarship Program will be running an interpreting course online for the foreseeable future. RMIT University will deliver the online course over 13 weeks.
Please note the following:

- Applications close on Monday 11 May 2020.
- Candidates MUST be an Australian citizen, or permanent resident to apply.

✔ Have you Downloaded COVIDSafe App and registered?
**Download COVIDSafe App :**The COVIDSafe app speeds up contacting people exposed to coronavirus. This helps us support and protect you, your friends and family.
Want more information on COVID-19? The NSW Government now has a dedicated portal where you can find information on the latest updates, how to protect yourself and others, community resources, multilingual resources and advice from NSW Health for various sectors. https://www.nsw.gov.au/covid-19
***Look after yourself and others :Take care of your physical and mental health at these difficult times. Stay connected, keep moving and stick to a routine. Reach out if you need help.***

- During this difficult time, if any of you need help, please contact the STA Executive Committee via ec@sydneytelugu.org or by calling us direct on the mobiles – for details, please visit www.SydneyTelugu.org.
- Help Stop the Spread, Stay Healthy and Stay Home until advised

మీ అందరికీ బుద్ధ పూర్ణిమ , రంజాన్  పండుగ శుభాకాంక్షలు.  Have a wonderful Mother's Day Celebrations. Happy Mother's Day.
Best Regards,

Vani Saradhi Motamarri,

Secretary, Sydney Telugu Association

❖❖❖❖❖`

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖


**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



అథ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః  (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)

అథ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)

22.

యావదేతాన్ నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్ |

కైర్మయా సహ యోద్ధవ్యమ్ అస్మిన్ రణసముద్యమే  || 22 ||

యావత్ = ఎంతవరకైతే

అహమ్ = నేను

అవస్థితాన్ = రణరంగమున నిలచియున్నట్టి

యోద్ధుకామాన్ = యుద్ధాభిలాషులైన

ఏతాన్ = ఈ ప్రతియోధులను

నిరీక్షే = చక్కగా చూడగలనో

అస్మిన్ = ఈ

రణసముద్యమే = యుద్ధరంగమునందు

మయా = నాతో (నాకు)

కైః, సహ = ఎవరితో

యోద్ధవ్యమ్ = యుద్ధము చేయవలసి వున్నదో (అంత వరకును రథమును నిలిపి యుంచుము.)

రణరంగమునందు యుద్ధాభిలాషులై నిలచియున్న ప్రతిపక్షయోధులందరను బాగుగా పరిశీలించునంత వరకును, వారిలో ఎవరితో నేను యుద్ధము చేయవలసి యున్నదో గమనించునంత వరకు రథమును నిలిపియుంచుము.

యుద్ధంలో శత్రువులతో తలపడడానికి ముందుగా అసలు శత్రుపక్షంలో ఎవరెవరు వున్నారు, వారు ఎంతటి పరాక్రమవంతులు, యుద్ధరంగంలో వారు ఏ వ్యూహంలో నిలబెట్టబడి వున్నారు, ఆ వ్యూహాన్ని తాను ఏ విధంగా ఛేదించాలి - ఇటువంటి విషయాల నన్నింటినీ ఆకళింపు చేసుకోవడం చాలా అవసరం. అందుకే అర్జునుడు శ్రీకృష్ణుడిని ఆ విధంగా కోరడం జరిగింది.

23.

యోత్స్యమానావేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః |

ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేః యుద్ధే ప్రియచికీర్షవః || 23 ||

దుర్బుద్ధేః = దుర్బుద్ధి గలవాడైన

ధార్తరాష్ట్రస్య = దుర్యోధనునకు

యుద్ధే = యుద్ధమునందు

ప్రియచికీర్షవః = ప్రియమును కలిగింప దలచినట్టివారు

యే = ఎవరెవరు

ఏతే = (కలరో) వీరు

అత్ర = ఇచ్చట (ఈ రణరంగమందు)

సమాగతాః = చేరియున్నారో

యోత్స్యమానాన్ = యుద్ధసన్నద్ధులై యున్నట్టివారిని

అహమ్ = నేను

అవేక్షే = చూచెదను.

దుర్బుద్ధియైన దుర్యోధనునకు ప్రియమును గూర్చుటకై యుద్ధమున పాల్గొనదలచి వచ్చియున్న రాజలందరను ఒక సారి చూచెదను. ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేః = అని అర్జునుడు అన్నాడు. అంటే దుర్బుద్ధి గల ధృతరాష్ట్రుని, కుమారుడు అనా, లేక, ధృతరాష్ట్రుని దుర్బుద్ధి గల కుమారుడగు దుర్యోధనుడు అనా? ఇద్దరికీ చెందుతుంది అని నా భావన. ఎందుకంటే, ధృతరాష్ట్రుడు రాజు. నిర్ణయాధికారం అతడిది. ఐనా పుత్రవ్యామోహంలో పడి, పాండవులకు వారికివ్వ వలసిన రాజ్యాన్ని ఇవ్వలేదు. అలాగే దుర్యోధనుడు తమకు ఐదు ఊళ్ళిచ్చినా చాలు అని కబురు పెట్టినా, సూదిమొన మోపేటంత జాగా కూడా ఇవ్వము అని భీష్మించుకు కూర్చున్నాడు. బుద్ధి నాశ్యాత్ ప్రణశ్యతి. బుద్ధి చెడినవాడు నశించిపోవునని గీతలో పరమాత్మ చెప్పాడు. ఇక్కడ బుద్ధి చెడిన దుర్యోధనునకు నాశము తప్పదు అని చెప్పడం కూడా ఉద్దేశ్యం. మన శిక్షాస్మృతి ప్రకారం నేరానికి సహకరించడం కూడ నేరమే. ప్రియచికీర్షవః = దుర్బుద్ధి గల దుర్యోధనుడికి ప్రీతి కలిగించడానికి యుద్ధంలో ఆతడికి కొందరు సహకరించారు. పాపానికి సహకరించిన వారు కూడా పాపులే కదా? అందువల్లనే వారందరూ కూడా సంగ్రామంలో నిహతులైనారు.

24, 25.

సంజయ ఉవాచ:

ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ! |

సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ || 24 ||

భీష్మద్రోణప్రముఖతః సర్వేషాం చ మహీక్షితామ్ |

ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి || 25 ||

సంజయః = సంజయుడు

ఉవాచ = పలికెను.

భారత! = భరతవంశమునందు జన్మించిన ఓ ధృతరాష్ట్రుడా!

గుడాకేశేన = (అంగుష్ఠ తర్జనుల మధ్యభాగము చేత కొలవదగిన కేశపాశము గల) అర్జునునిచే

హృషీకేశః = (మాయకు ప్రభువగు) శ్రీకృష్ణపరమాత్మ

ఏవం = ఈ రీతిగ

ఉక్తః = పలుకబడిన వాడై

ఉభయోః = రెండగు

సేనయోః = సేనలయొక్క

మధ్యే = మధ్య యందు

భీష్మద్రోణ ప్రముఖతః = భీష్మద్రోణుల ఎదుట

సర్వేషాం = సమస్తమైన

మహీక్షితాం = రాజులయొక్క (దగ్గరలో)

రథోత్తమం = శ్రేష్ఠమగు రథమును

స్థాపయిత్వా = నిలిపి,

పార్థ! = ఓ అర్జునా! సమవేతాన్ = కలిసియున్న శత్రువులగు

కురూన్ = కురువంశమునందు జన్మించిన దుర్యోధనాదులను

పశ్య = చూడుము

ఇతి = ఈ విధముగ

ఉవాచ = శ్రీకృష్ణుడు పలికెను.

సంజయుడు పలికెను - ఓ ధృతరాష్ట్రా! అర్జునుని కోరిక మేరకు శ్రీకృష్ణుడు ఆ దివ్యరథమును భీష్మద్రోణులకును, ఆ పక్షమునందలి మహారాజులందరికిని ఎదురుగా ఉభయసేనల మధ్య నిలిపెను. పిదప అతడు అర్జునునితో, 'పార్థా! ఇక్కడ సమావేశమైన ఈ కౌరవ వీరులందరిని పరికింపుము.' అని పలికెను.

గుడాకేశః = అంగుష్ట తర్జనుల మధ్య భాగము చేత కొలవదగిన కేశపాశము కలవాడు. నిద్రను జయించిన వాడు. తమోగుణమును నిర్జించిన వాడు. అతి జాగరూకుడు.

❖❖❖❖❖

# ఆయుర్వేదం -- కరోనా వ్యాధి

**డా. వి.ఎల్. ఎస్ శాస్త్రి, M.D.ఆయుర్వేదం, హైద్రాబాద్**

**ఆ**యుర్వేదం బహు ప్రాచీనమైన వేదకాలంనుంచి ఉనికిని చాటుకుంది. ఇది భారతీయ జీవనశైలికి సంబంధించిన శాస్త్రం. "ఆయువు" రహస్యాలకు కాణాచి. స్వస్థునికి (వ్యాధిరహితుడై ఇంద్రియాలు, మనసు, ఆత్మ ప్రసన్నంగా కలవాడు) రక్ష, రోగికి చికిత్స ఆయుర్వేద ప్రధానాశయాలు.

చరక సుశ్రుత వాగ్భటాచార్యులనబడే వృద్ధత్రయం సమగ్రమైన ఆయుర్వేదవర్ణనకు మూలస్తంభాలు. ప్రాచీనకాలం నాడే అధ్యయనార్థం ఆయుర్వేదాన్ని అష్టాంగాలుగా విభజించారు. అవి: "కాయచికిత్స (Internal Medicine), శల్యతంత్ర (Surgery), శాలాక్యతంత్ర 【 ENT, Eye & Dental Disorders】, కౌమారభృత్య లేక బాలరోగ ( Paediatrics including Gynaecology & Obstetrics), అగదతంత్ర (Toxicology), రసాయనతంత్ర ( Geriatrics together with promoting Virility, Immunity & Longevity), వాజీకరణతంత్ర ( Promoting Libido and Immunity) and గ్రహవిజ్ఞాన (Microbiology & Psychiatry).

## వ్యాధులకు ప్రధానకారణాలు

---- వర్గీకరణ

తల్లిదండ్రుల బీజదోషాలవల్ల,

ఆహారవిహారాలలోని తేడాలవల్ల వచ్చేవి 'నిజ' రోగాలు. వాతావరణం మార్పులు, ప్రకృతివైపరీత్యాలు, ప్రమాదాలవలన సంభవించేవి "ఆగంతుజ" రోగాలు. పంచమహాభూతాల కాలుష్యాలు మరియు ఇతర ఉపద్రవాలవల్ల కలిగే మూకుమ్మడి ( వందలు, వేలు, లక్షల్లో ) సంఘాత మరణాలను "జనపదోధ్వంశాలు" గా వర్ణించింది ఆయుర్వేదం. ఇవి మానవుని బుద్ధి వక్రిస్తే (ప్రజ్ఞాపరాధం) కలుగుతాయని కూడా నొక్కి చెప్పింది. ఒకరినుంచి మరొకరికి సంక్రమించే అంటువ్యాధుల్ని "సాంక్రామిక రోగాలు" గా అభివర్ణించింది. ఇవి సంక్రమించే మార్గాలేమిటో సుశ్రుతాచార్యులు ఇలా వివరించారు: 【 " ప్రసంగాత్, గాత్ర సంస్పర్శాత్, నిశ్వాసాత్, సహభోజనాత్, ఏకశయ్యాసనాత్ చాపి వస్త్రమాల్యానులేపాత్...... ఔపసర్గిక రోగాశ్చ సంక్రామంతి నరాన్నరాన్".】 .... మరీ దగ్గరగా ఉండి మాట్లాడటం, శరీరాలు తాకేటంత సన్నిహితంగా ఉండటం, ఒకరు వదిలిన ఊపిరిని మరొకరు పీల్చడం, రోగగ్రస్తునితో కలిసిభుజించడం, ఒకే శయ్యపై కలిసిపండుకోవటం, ఒకరుకూర్చునే ఆసనాలపై వేరొకరు కూర్చోవడం, ఒకరి వస్తువులు మరొకరు వాడటం (బట్టలు, పూలదండలు, ఆభరణములు, సుగంధలేపనాలు మొ.నవి) వలన ఒకరినుంచి మరొకరికి వ్యాపిస్తాయి.

**గ్రహరోగాలు**:

"గ్రహ" అంటే పట్టిపీడించేవి అనియర్థం (గృహ్ణాతి గ్రసతీతి గ్రహః). "పిశాచ" అంటే మాంసాన్ని తిని జీవించేది అనియర్థం ( పిశితమ్ అశ్నతీతి పిశాచః). 'రాక్షస' అంటే తనను తాను రక్షించుకొనేది అనియర్థం (రక్షసే రాక్షసః). 'భూత' అంటే ఉన్నది (భవతీతి భూతః) అనియర్థం. ఈ శబ్దాలన్నీ కంటికి కనిపించని 'సూక్ష్మాంగజీవుల' కి వర్తిస్తాయి.

ఇవి శుచి, శుద్ధి (asepsis & antisepsis) లేనిచోట పెరుగుతాయనీ, లేనివారిని ఆవహిస్తాయనీ కశ్యపుడు సుశ్రుతుడు స్పష్టీకరించారు. క్షమత్వం (రోగనిరోధకశక్తి) తక్కువగా ఉన్నవారిని సునాయాసంగా పట్టుకుంటాయని ఉటంకించారు. (శిశువులు, గర్భిణీస్త్రీలు, ప్రసూతలు, వృద్ధులకు మరింత జాగ్రత్తని సూచించారు). ఈ వివరణను బట్టి చూస్తే గ్రహ- మొదలగు పదాలన్నీ ఆధునిక పరిభాషలో "వైరస్, బాక్టీరియా" వంటి సూక్ష్మక్రిములని సుస్పష్టమౌతోంది. గ్రహాలు అసంఖ్యేయాలనీ,

గుంపులు గుంపులుగా ఉండి రకరకాల వ్యాధులు కలిగిస్తాయనీ ప్రస్తావిస్తూ , చాలావాటికి పేర్లు కూడా పేర్కొంటూ ఆయా వ్యాధి లక్షణాలనూ, వాటి నివారణ మరియు చికిత్సా పద్ధతులూ, ఔషధాలనూ కూడా వివరించారు. ఈ క్రిములను "ఉపకారులు, అపకారులు" అని రెండుగా విభజించారు. అంటే ఉదాహరణకు: మనిషి పేగులలో అభివృద్ధిచెంది దేహపోషణకు పనికొచ్చే బాక్టీరియాలన్నీ ఉపకారులు. వ్యాధులను కలిగించి కీడుచేసేవన్నీ అపకారులు.

అన్ని రోగాలకూ పేర్లు ఉండాలన్న నియమం లేదనీ, రోగ లక్షణాలను బట్టి, రోగం స్థిరపడ్డ అవయవభాగాలను బట్టి, వాతపిత్తకఫాలలోని దోష ప్రాబల్యాన్ని బట్టి చికత్స చేయాల్సి ఉంటుందనీ విడమర్చి చెప్పారు.

● విషాలను స్థావర (వృక్షాలకు సంబంధించినవి), జంగమ (జంతు సంబంధిత)ములుగా విభజించారు. ఒకరకపు విషానికి రెండవరకపు విషం చికిత్సకు ఉపకరిస్తుందని చెప్పారు.

● కరోనావ్యాధి:-

ఇట్టి వివరణ నేపధ్యంలో

ఒక గ్రహరోగంగానూ, సాంక్రామిక రోగంగానూ, జనపదోధ్వంశకరంగానూ, జంగమవిషంగానూ, ప్రాణవహాస్రోతస్సు (Respiratory System) వ్యాధి అధిష్ఠానంగానూ

సుస్పష్టమౌతోంది. త్రిదోషాలు మూడూ కలిసి వ్యాధి తీవ్రమైన స్థితికి చేరితే "సన్నిపాతజం" అవుతుంది. కొద్దిపాటి జ్వరం, తుమ్ములు, ముక్కుకారడం, గొంతునొప్పి, దగ్గు, ఆయాసం వంటి లక్షణాలు రోగతీవ్రత, రోగిక్షమత్వాన్ని బట్టి వ్యక్తమౌతుంటాయి.

కరోనా వ్యాధి నివారణ:

~~~~~~~~~~~~~~

పైన చెప్పిన వ్యాధి కారణాలకు దూరంగా ఉండటం (నిదాన పరివర్జనం). అంటే

* శుచి, శుద్ధి పాటించాలి
* ఇంటికి, పరిసరాలకు సాంబ్రాణి ధూపం వేయడం మంచిది.
* వేపకొమ్మలు, మామిడి తోరణాలు ద్వారాలకు కడితే ఆ ఆకులు సూక్ష్మక్రిములని పీల్చేసుకుంటాయి.
* మూడుపూటలా ముఖానికి వేడినీటి ఆవిరి పట్టాలి.(కావాలంటే నీటిలో కొంచెం పసుపు వేసుకోవచ్చు)
* మూడు పూటలా ఓ కప్పుడు వేడినీళ్లు త్రాగాలి.
* అల్లం/శొంఠి, వెల్లుల్లి కషాయంలో చిటికెడు పసుపు, పది చిటికెలు దాల్చినచెక్క పొడి కలిపి 30 మి.లీ (ఆరు చెంచాలు) రోజుకొకసారి త్రాగితే మంచిది. చిన్నపిల్లలకైతే ఒకటి రెండు చెంచాలు తేనెతో ఇవ్వవచ్చు. (ఈ కషాయం ఎన్నో రకాల క్రిములను హరిస్తుంది.)

➢ క్షమత్వ వర్ధకాలు ( Immuno- boosters):

* ఆమలకీ (ఉసిరికాయ ):- ఇది అత్యుత్తమ ఔషధం. కాయను నమిలి తిన్నా, ఓ చెంచా రసం తేనెతో నాకినా, ఎండించిన చూర్ణం (పొడి) మూడు గ్రాములు తేనె/నీటి తో సేవించినా రోగనిరోధక శక్తి మెరుగు పడుతుంది.
~~~~~~~~~~~~~~

* గొంతు గరగర తగ్గటానికి:

చిన్న అల్లం ముక్కను వేడి చేసి నమిలి మింగాలి. లేదా

"వ్యోషాదివటి" మాత్రలు: చప్పరించవచ్చు.

★ ఆహారం: జంక్ , పాస్ట్ ఫూడ్స్; నూనె పదార్థాలు, నాన్ వెజ్; శీతల పానీయాలు, ఐస్ క్రీములు, చాక లేట్లు మొ.నవి నిషేధం.

★ శాకాహారం, ఫ్రెష్ ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్ , సలాడ్స్, ఫైబర్ డైట్ ఎక్కువగా తీసుకోవాలి.

★ రోజుకి మూడు లీటర్ల వరకు నీరు త్రాగాలి.

**లాక్షిణిక చికిత్స** (Symptomatic Treatment)

~~~~~~~~~~~~~~~~~~~

* జ్వరానికి:- పైన చెప్పిన

వెల్లుల్లి కషాయం, లేదా

"త్రిభువన కీర్తిరస" మాత్రలు:

పూటకొక్కటి చొప్పున, రోజుకి మూడు మాత్రలు.

* దగ్గుకి:- తులసిఆకులు+ శొంఠి పొడి... టీ మంచిది.

లేదా.. "వాసారిష్ట"... పెద్దలకు మూడు పూటలా నాలుగేసి చెంచాలు నీటితో త్రాగాలి.

★ ఆయాసానికి:- "కనకాసవ"

అనే ద్రవరూప ఔషధాన్ని

4 teaspoons+ 4 చెంచాలు గోరువెచ్చని నీరు:-

మూడుపూటలా త్రాగాలి.

★ వీలుంటే నివారణకూ, చికిత్సకూ కూడా "మహాలక్ష్మీ విలాస రస" మాత్రలు.. (with gold): ఉదయం 1, రాత్రి 1 వాడు కోవచ్చు.

■ ముఖ్య గమనిక:-

√ శోకం, చింత, భయం మున్నగు ఉద్వేగాల వల్ల రోగనిరోధక శక్తి తగ్గి పోతుంది. కనుక ఈ పరిస్థితిని ధైర్యంతోనూ, ధీ శక్తితోనూ జాగ్రత్తగా ఎదుర్కోవాలి.

√ తేలికపాటి వ్యాయామం, ప్రాణాయామం ప్రతిరోజూ చెయ్యాలి.

√ అవసరాన్ని బట్టి వైద్యుని పర్యవేక్షణ తీసుకోవాలి.

❖❖❖❖❖
~~~~~~~~~~~~~~~~~~~


TELUGU ASSOCIATION INC.,SYDNEY Estd.,1992
WWW. SYDNEYTELUGU.ORG
/SYDNEYTELUGU
"Stay healthy, Stay safe Campaign."
COVID19
Support for International Students & Needy
Telugu Association Sydney
Wear a mask if you have a cough or runny nose
Wash hands frequently with soap
Cover your mouth with a tissue paper when coughing or sneezing
See a doctor if you feel unwell
FOR HEALTH SUPPORT ASSISTANCE
CONTACT
MOHAN KUMAR PARASU
0419 219 526
VISA AND IMMIGRATION SERVICES
CONTACT
MADHU BYREDDY
0425 209 397
1.5 METRE
MAINTAIN SOCIAL DISTANCING
LET'S ALL DO OUR PART
ACCOUNTING AND TAXATION SERVICES
CONTACT
HARI KOLLURI
0425 291 032
FOOD AND GROCERY ASSISTANCE
CONTACT
MURTHY VOLETI
0402 137 475
THANKS TO OUR SUPPORTING ORGANISATIONS
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
CENTRAL EQUITY 30TH
AWARD WINNING MELBOURNE DEVELOPER
OVER 70 PROJECTS DELIVERED AS PROMISED
Apex Dental Centre
Gentle, Caring, Quality Dentistry
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantpudi
Mortgage Broker & Tax Agent
Mobile: 0421374365
SMG Stone
SMG Stone pty ltd.
Mirch Masala
INDIAN CUISINE
Dosa Hut
Indian Multi Cuisine
ZARA VAULTS
Family Care GP
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
SoftLabs
Demands Delivered
Rainbow Dental Practice
@ sydney olympic park
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285
INDAUS IMMIGRATION
Home to all your migration needs...
Swagath
Biryani House
Sweet UTSAV
RAY
Finance Group
DESIGNED BY DSLRCREW- 0403226300
AVAIL THIS FREE SUPPORT DURING THE PANDAMIC PERIOD
President: SATEESH BV RAJU Mobile: 0408469758 Email: ec@sydneytelugu.org
For Further Details Contact: Vani Motamarri 0418184111 || Raj Gunnam 0431712501
STAY HEALTHY STAY SAFE

**LAZY INTERNATIONAL NAIL BITING CENTRE.**
**(A Multinational Company).**

శ్రీ పెయ్యేటి రంగారావు,హైద్రాబాద్



Office Order.

ఈ కార్యాలయములోని ఉద్యోగులకు ఈ క్రింది విధులను (Work from Home) నిర్వర్తించవలసినదిగా ఆజ్ఞ జారీ చేయడమైనది.

ఉదయము 7 గంటలకు: దంతధావనము తరువాత కాఫీ సేవనము, గోళ్ళు కొరుక్కొనుట.

స్నానానంతరము 9 గంటలకు: పూజగదిలో కూర్చుని ఏవేవో ఆలోచనలతో ఎక్కడెక్కడికో ఎగిరిపోవు మనస్సును బలవంతముగా నియంత్రించు విఫలప్రయత్నము చేయుచు భగవన్నామస్మరణము గావించుట.

ధ్యానానంతరము 10 గంటలకు: ఉపాహార సేవనము.

ఉపాహార సేవనానంతరము: టి.వి. వీక్షించుచు కునికిపాట్లు పడుట.

కునికిపాట్లు వచ్చినపుడు: శయ్యాగృహమునకేగి నిదురించుట.

కొద్దిపాటి నిద్రానంతరము ఒంటిగంటకు : మధ్యాహ్నభోజనము.

మధ్యాహ్నభోజనానంతరము 2 గంటలకు: టి.వి. వీక్షణము, కునికిపాట్లు.

కునికిపాట్లు వచ్చినప్పుడు: తిరిగి శయ్యాగృహమునకేగి నిదురించుట.

సాయంత్రము నాలుగు గంటలకు: తిరిగి కాఫీ సేవనము.

5 గంటలనుంచి 8 గంటలవరకు: టి.వి. వీక్షణము

8 గంటలకు: రాత్రిభోజనము

9 గంటలనుంచి పదకొండు గంటలవరకు: టి.వి. వీక్షణము, కునికిపాట్లు పడుట.

పదకొండు గంటలకు: శయ్యాగృహమునకేగి బలవంతముగా నిద్రకుపక్రమించుట.

❖❖❖❖❖

WESTMEAD
DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

## 'కరోనా' కరుణ


**శ్రీ కొంచాడ మల్లికేశ్వరరావు,మెల్బోర్న్**

ప్రతీ రోజు ఎవరికి వారు ప్రొద్దున్నే లేచి
పట్టెడు ఫలహారం తిని పొట్లాలు పట్టుకెళ్ళేవాళ్ళు
పిట్టలు గూళ్ళకు చేరినట్లు ఇంటికి చేరి
ఎవరికి వాళ్ళు పొట్ట నింపుకొని నిద్రపోయేవాళ్ళు
రోజూ ఇంటి గూడునుండి ఎగిరిపోయే పక్షులు
గూడు గదుల్లోనే ఉంటున్నాయి
గదులుకి గోడలున్నా గుండెలకి లేవంటున్నాయి
'కరోనా' కరుణ గాలి సోకి కాలం గడుపుతున్నాయి
ఒక్కరోజు వంట చేస్తే చేతులు వంకర్లు తిరుగుతున్నాయి
బజారుకెళ్ళి సరుకులు తెస్తే కాళ్ళు నెప్పెడుతున్నాయి
జీవితమంతా జీతంలేని అమ్మ చాకిరీ చూసి కడగండ్లు తిరుగుతున్నాయి
'కరోనా' కరుణ గాలి సోకి ఆత్మ పరిశీలనాలోచనలు అలముకుంటున్నాయి
ఎప్పుడో ఊహ తెలియని వయసులో మా నాన్న ఇచ్చిన పుస్తకం
తెరచి చదివిన పాపాన పోలేదు ఈ మస్తకం
ఎన్నెన్ని జ్ఞాపకాలు, ఎన్నెన్ని మధుర స్మృతులు, జీవిత సత్యాలు
'కరోనా' కరుణ గాలి సోకి పుస్తకం తెరిపించింది – ఇది సత్యం
దుమ్ము పట్టి గది మూలల్లో సాలెపురుగు  గూళ్ళు కట్టాయి
టైము లేదని కొన్ని సంవత్సరాలు చూస్తూనే గడిచిపోయాయి
మూల కూర్చున్న చీపురు ముందుకొచ్చి మురిసిపోయింది
'కరోనా' కరుణ గాలి సోకి సాలెగూళ్ళు అంగటి చేరాయి
ఎన్నో మైళ్ళ దూరాన అమ్మ, నాన్న ఎదురు చూస్తున్నారు
కష్టకాలంలో పిల్లలు కనిపిస్తారా అని కలవర పడుతున్నారు
అన్నిటికీ ఆ దైవమే సమాధానమని సర్దుకుపోతున్నారు
'కరోనా' కరుణ గాలి సోకి విలవిలలాడుతున్నారు
మానవాళి తనని తాను నిరూపించుకునే సమయం ఆసన్నమైంది
కులమతాలకతీతంగా పోరాట పటిమను అలవరుచుకోమంటుంది
మానవ జాతే మన కులమని మసులుకోమంటుంది
'కరోనా' కరుణ గాలి ఉత్తమమైన పాఠాన్ని నేర్పింది

❖❖❖❖❖




అమ్మా! టిఫిన్లిస్తున్నావ్.. కాఫీలందిస్తున్నావ్..
భోజనాలొండి పెడుతున్నావ్.. అన్నీ నవ్వుతూ
ఆనందంగా చెయ్యొచ్చు కదే?



# రోగం - తాళం

-- సరసి, హైద్రాబాద్




పొద్దున్నే ఫోను. “ఏరా ఎక్కడున్నావ్? ఏం చేస్తున్నావు?” అడిగేడు అంతర్వేది. ‘ప్రతి రోజూ ఈ ప్రశ్నలు విని విని విసిగిపోయా. ఈ లాకవుటు పుణ్యమా అని కొంప కదిలింది లేదు. తింటూ, తిట్టుకుంటూ చూరు పట్టుకు వేళ్ళాడ్డం తప్ప వేరే ఏ పనీ చేసింది లేదు’ అనుకున్నాడు సూరి ఫోన్ కట్ చేసి.

“జంతూనాం నరజన్మ దుర్లభం’ అన్నారు. ఈ దుష్ట వైరస్ జంతువుల్లో పుట్టి దుర్లభమైన నరజన్మని పట్టుకుని పీడిస్తోంది.” అంటూ టీవీలో ప్రవచనం చెబుతున్నారొకాయన.

చిన్నాడు ఇంట్లోకొస్తూ వొళ్ళు నొప్పులంటూ పక్కకేడు. ఏడుపెంకులాట ఆడుతూ పడ్డాడట. “నా నాయనే, అయినా ఇన్నేళ్లొచ్చి ఇంకా పెంకులాట ఏవిట్రా” అంటూ వేణ్ణీళ్ల కాపడం పెట్టసాగింది సూరి తల్లి. “బామ్మా పడింది వీడు కాదే! పోలీసు లాఠీ దెబ్బలు! రోడ్డు మీదకెళ్ళాడుగా!” అంది మనవరాలు. “అప్పట్లో తాతగారు, ఇప్పుడు నేను ఇద్దరం సొతంత్రం కోసమే కదా లాఠీ దెబ్బలు తిన్నాం.” అన్నాడు చిన్నాడు కొంటె చూపు చూస్తూ.

‘ఇల్లు కదలడు, ఎవరితోనూ కలవడు, ఎలా బతుకుతాడో ఏవిటో’ అంటూ పెద్దవాళ్ళు బాధపడేవాళ్లు పూర్వం. ఇప్పుడు అలాటివాళ్లే బతికి బట్ట కడతారట. ‘బయటి కెళితేనే రోగం, చక్కగా ఇంటి పట్టునుండడానికేం రోగం?’ అంటూ టీవీల్లో హోరెత్తిస్తున్నారు.

ఇప్పుడు ప్రపంచంలో ‘నెగెటివ్’ పదం ఏదైనా ఉందీ అంటే అది ‘పాజిటివ్’ అట! పదేపదే టీవీలో ‘పాజిటివ్’ బాధితుల స్కోర్ చూస్తూ వణికిపోతున్నవాళ్ళని ఊరడించడానికా అన్నట్టు ‘మాయాబజార్’ సినిమా నాలుగోసారి వేసారు వారం రోజుల్లో. అదెన్నిసార్లు చూసినా తనివితీరని మాయ సినిమా కదా !

కరోనా బాధితుల కొరెంటైన్ కోసం, వైద్యం కోసం కొన్ని రైలు పెట్టెలని సిద్ధం చేశారట! 'బాగానే ఉంది కాని, జబ్బు కన్ఫర్మ్ అయిన వాళ్ళకి బెర్తులిచ్చి, కన్ఫర్మ్ కాని వాళ్లకి ఆర్.ఏ.సీ. ఇస్తారా' అని అడిగేడట తరచూ రైల్లో వెళ్లే ప్రయాణీకుడొకడు.

ఆ రోజు పెద్దాయన టీవీలో కనిపించి 'ఆదివారం రాత్రి దేశంలో అందరూ దీపాలు వెలిగించండి' అంటే సూరి ఇంట్లో అందరూ ఉత్సాహంగా కొవ్వొత్తుల దీపాలు వెలిగించి గోడమీద వరసగా పెట్టారు. ఇంతలో పక్కింటావిడ తన భర్త గారి మూతిని చీర కొంగుతో కప్పి వెనక నించి బిగించి పట్టుకుని కనిపించింది! మొదట వైరస్ మాస్కేమో అనుకున్నా తరవాత ఎందుకో డవుటొచ్చి అడిగింది సూరి భార్య గోడ మీద నించి. "ఇవేళ ఈయన పుట్టిన రోజమ్మా. అలవాటు ప్రకారం దీపాలు ఎక్కడ ఊది ఆర్పేస్తారోనని భయం!" అంది పక్కావిడ సిగ్గుపడుతూ.

ఆ మర్నాడు పొద్దున్నే "యావండీ. పొరబాటు జరిగింది తిట్టకండేం" అంటూ పక్కకొచ్చి నిలబడింది శ్రీమతి సూరి. అతగాడు గోళ్లు కట్ చేసుకుంటున్నాడు సీరియస్ గా. "పాలవాడి కివ్వాల్సిన డబ్బులు నిన్న పేపర్ వాడి కిచ్చేసానండీ. ఇప్పుడు పాలవాడొచ్చాడు" అందామె మొహం దిగాలుగా పెట్టుకుని. "మరీ అంత గుర్తుపట్టలేకుండా ఉన్నావా" గసురుకున్నాడు సూరి. "నోటికి అడ్డంగా మాస్కు కట్టుకుంటే వీడే వాడనుకున్నానండీ" అందామె. నిజమే మాస్కులతో అదే రిస్కు.

కొద్దిసేపయ్యాక వచ్చి "మీకెలాగూ పని లేదుగా వీడికి క్షవరం చెయ్యండి" అంటూ ఆర్డర్ బుక్ చేసి, కత్తెరనీ, చంటాడినీ అతని చేతుల్లో పెట్టింది. వాడి జుట్టు గుబురు దుబ్బులా పెరిగిపోయింది. వాడికేవిటి సూరిక్కూడా తల మీద గడ్డి మోపు పెట్టినట్టుంది. " వీడికి చేస్తా కానీ, తరవాత నాకు నువ్వు చేస్తావా" అన్నాడు. "నేనా? నాకు రాదు" అందామె విసవిసా వసారాలోకి వెళుతూ. "యూ ట్యూబులో చూసి చెయ్యవే" అన్నాడు గట్టిగా, వినిపించుకోదని తెలిసినా.

"ఈ సమస్య నీ ఒక్కడిదే కాదు బ్రదర్. ప్రతి ఇంట్లోనూ ఉన్నదే. అందుకే 'సంచార క్షౌర శాల' ఒకటి నడిపే ఆలోచనలో ఉన్నా" అన్నాడొక కమర్షియల్ ఫ్రెండు ఫోన్లో.

ఇదిలా ఉండగా, సూరి తల్లి తిరుపతిలో భక్తుల్ని అనుమతించడం లేదని తెలిసి తెగ బాధపడిపోతోంది మధ్య. "ఒరేయ్ అబ్బాయ్, ఇలారా" అంటూ ఏదో కొంపలంటుకుపోతున్నట్టు పిలిచి " హుండీలో డబ్బులు పడకపోతే పాపం వెంకన్న కుబేరుడప్పు ఎలా తీరుస్తాడ్రా?" అంది. బుర్ర గోక్కున్నాడతడు ఏం చెప్పాలో తెలియక. "దేవుడి బాధలు కూడా మనం ఎక్కడ తీరుస్తామే అమ్మా, ఆయనే మన బాధలు తీర్చాలి గానీ " అన్నాడు.

"బాధంటే గుర్తుకొచ్చిందొరేయ్! నన్ను బాల పిన్ని ఇంటికి తీసుకెళ్లవా? నీకసలు ఆ ఉద్దేశమే లేదురా" అంటూ నిష్ఠూరాస్త్రం వొదిలింది . "ఎలా తీసుకెళ్ళనమ్మా? బయటకెళితే తంతున్నారు. రోడ్డు మీద సాధ్యం కాదు, గాల్లో తీసుకెళ్లడానికి ఏ హెలికాప్టరో కావాలి. లేకపోతే ఇక్కడనించి పిన్నిఇంటిదాకా సొరంగం తవ్వాలి" అన్నాడు. "పోనీ తవ్వండి నాయనా, ఇంట్లో అందరూ ఖాళీగానే ఉన్నారుగా?" అనేసి లోపలికెళ్ళిపోయిందామె.

'సొరంగం తవ్వడం కాదు గాని ఈ నెల్లాళ్ళలో అందరం ఇంట్లో కూర్చుని పాత జ్ఞాపకాలు అనేకం తవ్వుకున్నాం. పుట్టేక ఇన్ని రోజులు అందరం ఎక్కడికీ వెళ్లకుండా కలిసి కూర్చున్నదీ లేదు. తిన్నదీ లేదు. ఈ ఇబ్బందికరమైన రోజుల్ని ఆనందకరమైన రోజులుగా, మధురమైన జ్ఞాపకాలుగా మలుచుకునే పనిలో పడ్డాం ఇపుడు.' తృప్తి పడ్డాడు సూరి, లోపల వేసిన తాళం కప్ప లాగి చూసి.

❖❖❖❖❖



**Dr. Murali Thiruvengadam**
MBBS, FRACGP

Principal GP, Conjoint Lecturer
Western Sydney University

Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam

RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE

P: (02)88891383 | F: (02)86254326

# Bulk Billing

OPEN 7 DAYS

New Medical Centre at
## Quakers Hill

Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm

G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763

88891383
Fax: 86254326

www.railwayroadmedical.com.au

# భైరవీయం

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

' ఓ రాజాబాబూ!'

' నవ్వవయ్యా బాబూ, నీ సొమ్మేం పోయింది?  అహ.....నీ సొమ్మేం పోయింది?'

' బాబ్బాబు, నవ్వరా రాజబాబూ!'

అంటూ పాట పాడుతూ, సెకండ్ ఇంటర్ చదివే క్లాస్ మేట్సు, రూమ్ మేట్సు అయిన సతీష్, రవి, ప్రసాదు ఎప్పుడూ నవ్వని రాజబాబుని ఏమైనా సరే, నవ్వించాలని పందాలు వేసుకుని శతవిధాల ప్రయత్నిస్తున్నారు.  ఎన్ని జోక్స్ చెప్పినా, ఎన్ని వేళాకోళాలు చేసినా, అతడి మోముపై కనీసం చిరుమందహాసపు ఛాయలు కూడా లేవు.

అతణ్ని నవ్విస్తే వెయ్యి రూపాయలు పందెం కాసుకున్నారు.  ఎవరు గెలిచినా మిగతా ఇద్దరూ చెరో వెయ్యి సమర్పించుకోవాలి.  వారం రోజులు టైము పెట్టుకున్నారు.  అప్పట్నించీ చెప్పని జోకు లేదు, చెయ్యని వేళాకోళాలు, చెయ్యని వెకిలి చేష్టలు లేవు.  ఇహ వాళ్ళకి ఓపిక సన్నగిల్లింది.

' ఒరే రాజబాబూ, నవ్వరా!  ఒకసారి నవ్వరా!  పందెం గెలిస్తే నలుగురూ పార్టీ చేసుకుందాం.  ఎంత చదువు మీద శ్రద్ధ వుంటే మాత్రం నవ్వకుండా వుండడం ఆరోగ్యానికి మంచిది కాదు.  నవ్వడం ఒక యోగం, నవ్వలేక పోవడం ఒక రోగం అన్నారు జంధ్యాల.  అందుకే నవ్వు ఆరోగ్యానికి మంచిది అంటూ నవ్వుల క్లబ్బులు కూడా పెడుతున్నారు.  నువ్వు నవ్వితే నిన్ను చూసే వాళ్ళు కూడా హాపీ ఫీలవుతారు.  మేం ముగ్గురం నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటూంటే, నువ్వొక్కడివీ నవ్వకపోతే మాకు బాధగా వుంటుంది.'

ఇల్లా వాళ్ళేం చెప్పినా రాజబాబు నవ్వలేదు సరికదా, సమాధానం కూడా చెప్పలేదు.  అందుకని అతడిని నవ్వించడంలో వాళ్ళు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి.

ఒక రోజున ఆ నలుగురూ కలిసి వస్తూండగా ఉన్నట్లుండి ఒక ఇంటి వద్ద ఆగి ఒక్కసారిగా పగలబడి నవ్వడం మొదలుపెట్టాడు రాజబాబు.

' రాజబాబు నవ్వాడోయ్, రాజబాబు నవ్వాడోయ్ ' అంటూ అతని చుట్టూ పాట పాడుతూ ఎగిరి గంతులేసారు మిగతా ముగ్గురూ.  కాని అతనెందుకు నవ్వుతున్నాడో అర్థం కాలేదు వాళ్ళకి.  వాళ్ళు అతణ్ని నవ్వించే ప్రయత్నాల వల్ల అతడు నవ్వలేదు.

పక్క పక్క ఇళ్ళలోని రెండు పెంపుడు కుక్కలు, ఒకటి ఆల్సేషియన్ డాగ్, మరోటి పొమేరియన్ డాగ్, రెండూ భౌ భౌ అని అరుచుకుంటున్నాయి.   చాలాసేపు అరుచుకున్నాక, ఆల్సేషియన్ డాగ్ వున్న ఇంటికి ఎవరో వస్తే వాళ్ళ మీద మొరుగుతోంది ఆల్సేషియన్ డాగ్.

మరో ఇంటికి ఎవరో వస్తే వాళ్ళమీద అరవకుండా, యజమాని మీద అరుస్తోంది పొమేరియను.

ఇదంతా ఏమీ అర్థం కాక, ' ఏమైంది నీకు రాజబాబూ? ఆ కుక్కలు రెండూ మొరుగుతోంటే నవ్వుతున్నావేమిటి? మా మాటలకి, మేం చెప్పే మంచి జోకులకి, ఏం చేసినా నవ్వని నువ్వు, అవి మొరుగుతోంటే నవ్వుతావా?'

అప్పుడు రాజబాబు ఇల్లా అన్నాడు, ' అవి మొరగడం లేదు. అవి మాట్లాడుకుంటున్నాయి. నేను నా పదేళ్ళ వయసప్పుడు, నేను ఉన్న చుట్టుపక్కల ఇళ్ళలో చాలా పెంపుడు కుక్కలు వుండేవి. వాటికి నేనంటే చాలా ఇష్టం. అవి నన్ను విడిచిపెట్టేవి కాదు. వాటిని నేను బాగా స్టడీ చేసాను. అందుకే వాటి భాష తెలుసు నాకు.'

' ఐతే అవేం మాట్లాడుకున్నాయో చెప్పు?' అనడిగారు ముగ్గురూ.



' భౌ.......భౌ.........భౌ..........భౌ....భౌ.........'

'భౌ.......భౌ.....భౌ.....భౌ....భౌ....'

' గుర్...గుర్....గుర్....'

ఆవ్....ఆవ్....ఆవ్....'

' గుర్.........గుర్......గుర్......'

' భౌ....భౌ....భౌ.....గుర్....గుర్.....'

' హాయ్! ఇంటికెవరో వస్తే మొరుగుతున్నా. నువ్వేంటి, ఎవరూ రాకపోయినా అదో రకంగా మొరుగుతూ ఇంటివాళ్ళ మీద గుర్రుమంటున్నావు? కొత్తగా వచ్చావా?'

' ఔను. కొత్తగా వచ్చాను. నా పేరు రూబీ.'

' వెరీ నైస్ నేమ్. నువ్వు చాలా అందంగా కూడా వున్నావు.'

' నా పేరు టైగర్.'

' హాయ్! గ్లాడ్ టు మీట్ యు.'

' థాంక్ యూ. అది సరే, నిన్ను కొన్నారా, ఊరికే ఇచ్చారా, లేక పారిపోయి వచ్చావా?'

' వెయ్యి రూపాయలు పెట్టి ఇంకో యజమాని కొన్నారు నెల వయసున్నప్పుడు. ఇప్పుడు ఈ యజమానికి ఊరికే ఇచ్చారు.'

' చక్కగా పాలనురుగులా తెల్లగా వున్నావు. ప్యూర్ పొమేరియను వంశానికి చెందిన దానివి. బొమ్మలా ముద్దుగా వున్నావు. కావాలని కొనుక్కుని ఎందుకిచ్చేసారు? సరిగా పెంచలేకా?'

' అదేంకాదు. సరిగానే పెంచారు. తిండికి లోటు లేదు. బాగానే పెట్టేవారు.'

' నాన్ వెజ్ పెట్టేవారా?'

' అంటే?'

' అది కూడా తెలీదా? నాన్ వెజ్ అంటే మాంసం. అంటే వాళ్ళు శుద్ధ వెజిటేరియన్లన్న మాట! పోనీ ఎగ్గన్నా తిన్నావా? వద్దులే, అదీ తెలిసుండదు నీకు.'

' తెలుసు, తెలుసు. నిన్ననే ఇక్కడ పెట్టారు. ఈ రోజేదో ప్రత్యేకం చేసారు. నాన్ వెజేనేమో. ముక్కుపుటాలదిరి పోయాయి.'

' అదివరకు ఏం తినేదానివి?'

' పొద్దున్నే గ్లాసుడు పాలు, మధ్యాహ్నం పెరుగన్నం, రాత్రి సరిగ్గా తొమ్మిదింటికి పెరుగన్నం. మధ్య మధ్యలో బిస్కట్లు, బ్రెడ్ ముక్కలు వేసేవారు. నాకు బిస్కట్లంటే మహా ఇష్టం. ఎప్పుడన్నా వీధిలోకో, పక్కవాళ్ళ ఇళ్ళలోకో పారిపోతే, బిస్కట్ పెడతా, రమ్మనేవారు. వెంటనే వచ్చేదాన్ని. వచ్చాక బిస్కట్ ఇచ్చేవారు. అప్పుడు మళ్ళీ పారిపోకుండా గొలుసు వేసి కట్టేసేవారు. ఒక పట్టాన నలుగురైదుగురు కలిసినా నన్ను పట్టుకోలేక పోయేవారు. నా పరుగుతో ఎవరూ అందుకోలేక పోయేవారు. అందుకే నాకోసం ఎప్పుడూ బిస్కట్లు కొని వుంచేవారు.'

' అంటే వాళ్ళని చాలా బాధ పెట్టే వుంటావు. చెప్పిన మాట వినేదానివి కాదన్న మాట. అందుకే నిన్ను పంపించేసుంటారు. ఔనా?'

' కాదు. వాళ్ళని కరిచేదాన్ని.'

' ఏమిటీ? నిన్ను ప్రేమగా పెంచుకునే వాళ్ళని కరిచేదానివా? ఎందుకు? వాళ్ళు కొట్టేవారా?'

' అబ్బే, కొట్టేవారు కాదు. కరిచినప్పుడు బాగా కొట్టేవారు. అప్పుడు పళ్ళు బైటికి పెట్టి కోపంగా, మొహం వికృతంగా పెట్టేదాన్ని. వాళ్ళు నా భీకరాకారం చూసి చాలా భయపడేవారు.'

' గొప్పగా చెప్పుకుంటున్నావే? ఇంట్లో వాళ్ళని కరవడం తప్పు కదూ? అసలు వాళ్ళంటే ఎందుకంత కోపం నీకు?'

' ఎందుకా? చెబుతాను విను. ఒకసారి నేను నాలుగు నెలల వయసులో వున్నప్పుడు బైటివాళ్ళు వస్తే ఇంకా మొరగటం లేదని వాళ్ళకి బాగా దగ్గర స్నేహితుల ఇంట్లో పెట్టారు. అక్కడ రెండు అమ్మాయి కుక్కలు, అదే ఆడ

కుక్కలున్నారు. నేనదే ఫస్ట్ టైమ్, కుక్కల్ని చూడటం. నేను మొరగటం నేర్చుకుంటానేమో అనుకున్నారు. కాని బైటవాళ్ళొస్తే అవి మొరిగేవి. కాని నేను మొరగలేదు. మొదట్లో నన్ను చూసి అవి మొరిగినా, తరవాత నాతో స్నేహం చేసి నాకు ఒకటే కిస్ లిచ్చాయి. నా ఒళ్ళు జలదరించింది. నా మనసు పులకించింది. కలిసి ఆడుకునే వాళ్ళం. కలిసి కబుర్లు చెప్పుకుంటూ పడుకునే వాళ్ళం. చాలా జాలీగా గడిపాం. వారం అయాక నన్ను ఇంటికి తీసుకొచ్చారు. కాని నా మనసు బాగా పాడైపోయింది. ఆ అమ్మాయికుక్కల్ని మరిచిపోలేక పోయాను. అన్నట్టు వాటి పేర్లు సైసీ, ఫ్లఫీ. అవిచ్చిన కిస్ లు నా మనసుని దోచాయి. మర్చిపోలేకపోయాను. అన్నం, నీళ్ళు, పాలు...ఏమీ ముట్టలేదు. కంగారు పడి నన్ను ఆస్పత్రికి తీసికెళితే ఇంజక్షను చేసారు. అప్పట్నించీ వాళ్ళమీద నాకు చాలా కోపం వచ్చేది. అందర్నీ కరిచేదాన్ని. ఒకసారి ఆ ఇంటి యజమానురాలి మీద మీదకి ఎగిరి, ఆమెని నానా తిట్లూ తిడుతూ, కరవటానికి ప్రయత్నించి, చాలా కిరాతకంగా ప్రవర్తించాను. ఆరోజు ఆవిడ చాలా ఏడ్చింది. చాలా భయపడిపోయింది. ఓ గూండాని తెచ్చి పాలు పోసి పెంచుతున్నామన్నారు. ఆవిడ బిస్కట్లు పెట్టి, నాతో మంచిగా, ప్రేమగా వుండాలని చూస్తే, ఆ బిస్కట్లు తిని, కరిచేదాన్ని. ఇంక అందరికీ నేనంటే చాలా భయం పట్టుకుంది. నన్ను టచ్ చేయటానికి కూడా భయపడేవారు. ఇంక నన్ను వేరే వాళ్లకి ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఐనా నా బుద్ధి మారలేదు. కరవటమూ మానలేదు. అమ్మగారు నన్ను తిడుతూండేవారు. ' నీది కుక్కబుద్ధి, మనుషులకన్నా హీనంగా ప్రవర్తిస్తున్నావు, నీకు విశ్వాసం లేదు, తిండి తిని కరుస్తావు, ఫో అవతలకి, రోడ్డు మీదకి పోయి ఊరకుక్కలా బతుకు. పొమేరియను వంశంలో చెడబుట్టావు ' అంటూ ఇంకా మా తాత ముత్తాతల్ని, నా వంశాన్ని చెడ తిట్టేవారు. నాకు మా తాత బుద్ధులు వచ్చుంటాయనే వారు. మా తాత ఉత్తముడు. ఎంతటి మహా కాలభైరవుడో వాళ్ళకేం తెలుసు? నాకు మనసులో శూలాల్లా గుచ్చుకునేవి వాళ్ళ మాటలు. కాని వాళ్ళు కొట్టినా, తిట్టినా నా కరిచే బుద్ధి మార్చుకోలేక పోయాను. బైటివాళ్ళొస్తే మాత్రం తోకాడించి వాళ్ళమీద ఎంతో ప్రేమాభిమానాలు కురిపించే దాన్ని. అది వాళ్ళకి నచ్చేది కాదు. అందుకే ఇంద్రభవనం లాంటి ఆ ఇంట్లోంచి ఈ పూరిపాకలోకి వచ్చిపడ్డాను. ఇతన్ని యజమాని అని చెప్పుకోటానికే సిగ్గుగా వుంది. ఇతను, ఇతని భార్య నల్ల భూతాల్లా వుంటారు. అదివరకు యజమాని దగ్గర ఇతను పనికుర్రాడు.'

' చాలు, చాలు. ఇంక చెప్పకు. వాళ్ళు కాబట్టే ఊరుకున్నారు. మరొకళ్ళయితే గొలుసులతో కొట్టేవారు. తిండి పెట్టే వాళ్ళనే కరుస్తావా? ఛీ! నీ కుక్కబుద్ధి పోనిచ్చుకున్నావు కాదు. ఇంట్లోవాళ్ళని కరిచి, బైటి వాళ్ళని ఆదరిస్తావా? ఎంత ఘోరం! సెక్యూరిటీ గురించే కదా, మనని పెంచుకుంటారు? అలాంటిది నీ వల్లే వాళ్లకి సెక్యూరిటీ లేకుండా పోయిందంటే, నువు వాళ్ళని చాలా బాధ పెట్టావన్న మాట. మనిషి కన్నా కుక్కలకి విశ్వాసం అని, మనిషి కన్నా కుక్క నయం అని మన కుక్కజాతిని ఆదర్శంగా చెప్పుకుంటారు. అలాంటిది నువ్వు క్షణికమైన లవ్ లో పడి, మన కుక్కజాతినే అవమాన పరిచావు. ఏ పెంపుడు కుక్కా నీ అంత నీచాతి నీచంగా ప్రవర్తించదు. మరి నేనిలాగే వుంటానా? మా యజమాని కూచో అంటే కూచుంటా. నుంచో అంటే నుంచుంటా. సరే, చేసుకున్న దానికి అనుభవించు. ఈ పూరిగుడిసెలో నన్నా సరిగా వుండు. వచ్చే జన్మలోననన్నా నీ బుద్ధి మారి, గొప్పవాళ్ళ ఇళ్ళలో పడతావు. వస్తా, ఎవరో వస్తున్నట్లున్నారు. వాళ్ళని చేతనయితే కరుస్తా. లేకపోతే మొరుగుతా.'

' భౌ....భౌ....భౌ....భౌ....'

' నేనూ వుంటా. మా యింటికి ఎవరో వస్తున్నారు. వాళ్లకి అతిథి మర్యాదలు చేయాలి. మా యజమాని నన్ను

పట్టుకోకుండా విడిపించుకోటానికి అతని మీద మొరగాలి.....'

' భౌ....భౌ......భౌ......భౌ......'

' గుర్.....గుర్..గుర్..గుర్........'

' ఆవ్......ఆవ్.........ఆవ్........ఆవ్......'

' భౌ....భౌ......భౌ..........భౌ...........'

' గుర్......గుర్..........గుర్......గుర్............'

*************************

' ఒరే ప్రసాదూ! కుక్కలు మొరుగుతుంటే భలే కథల్లి చెప్పాడురా వీడు. బహుశా క్రితం జన్మలో వీడు కుక్కయి వుండాలి.' అన్నాడు వాసు.

' ఔనురా వాసూ! మానవమాత్రులం, స్నేహితులం - మనం జోకులేసినా నవ్వని వీడు, కుక్కలు మొరుగుతే నవ్వాడంటే, క్రితం జన్మలో కుక్కే.'

' ఇంతకీ ఏ జాతి కుక్కో?' అన్నాడు సతీష్.

ఇంతలో ఆ నలుగురూ రూముకి చేరుకున్నారు. తలుపు తాళం తీసి లోపలికెడుతూండగా, అరుస్తూ పిల్లి ఎదురయ్యింది.

' ఒరేయి రాజబాబూ! నీకు కుక్కల భాష తెలిసున్నప్పుడు మిగతా జంతువుల భాష కూడా తెలిసుండాలి. ఆ పిల్లి ఏమందో చెప్పు?' అన్నాడు వాసు.

మిగతా ఇద్దరూ వాసు ఏం చెబుతాడా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.

' పిల్లేమందో చెప్పు మరీ.' అన్నారు మిగతా ముగ్గురూ.

' మ్యావ్..........మ్యావ్........అంది.'

' ఛా! మాకు తెలీదు అది మ్యావ్ అందని. అది కాదు నాన్నా, దానర్థం ఏమిటో చెప్పు.'

' ఏముంది? సింపుల్! ఆ మాత్రం తెలీదా? ఆకలేస్తోంది, పాలు పొయ్యమని అరుస్తోంది. సరిగ్గా ఈ టైముకి దానరుపు వినగానే ప్రసాదు పాలు పోస్తాడుగా? అందుకే ' ప్రసాదూ! ఆకలేస్తోంది, పాలు పొయ్యి.' అని దానర్థం.'

ఇంతలో ఒక మేక ' మే.మే......మే...మెమెమే..' అని అరుచుకుంటూ పోతోంది వీధిలో.

' అ మేకేమంటోందో చెప్పు?' అన్నారు ఫ్రెండ్స్.

' ఏముంది?  ఈరోజు కార్మిదినం.  నిన్నటితో ఏప్రిల్ వెళ్ళిపోయింది.  ఈ రోజు నించీ మే....మే...మే........అని అరుస్తూ, ' ప్రపంచా కార్మికులారా!  ఏకం కండు!' అంటూ మేడే శుభాకాంక్షలు తెలుపుతోంది.'

రాజబాబు తెలివిగా విశ్లేషించి చెప్పిన విధానానికి ముగ్గురూ ముగ్ధులై, ' పోస్లేరా, ఏదో విధంగా ఇప్పటికైనా నవ్వావు.  ఐతే ఆ వెయ్యి రూపాయల పందెంలో ఆ కుక్కలే గెలిచాయి.' అనుకుంటూ, మొత్తానికి రాజబాబు నవ్వినందుకు ఆ నలుగురూ కలిసి ' నవ్వుతూ బతకాలిరా' సినిమాకి వెళ్ళారు.

❖❖❖❖❖

## <u>వాహిని ఈ మాసపు ప్రశ్నావళి</u>

**'వాహిని'** మాసపత్రికలో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిలో **ఒకరికి Just Cakes** వారిచే $25 విలువ గల Gift Voucher కానుకగా అందించబడుతుంది. సమాధానాలు Vahini@sydneytelugu.org e-mail కు మే 30 వ తేదీలోగా పంపగలరు.

**'తెలుగు సాహిత్యంలో మీరు చదివిన ఒక మంచి పుస్తకం మరియు రచయిత గురించి క్లుప్తంగా తెలుపండి.'**



**గత మాసపు ప్రశ్నావళి సమాధానాలు:**

- మాండలీకాలు అంటే ఏమిటి. నాలుగు ఉదాహరణలు ఇవ్వండి.
- బుడుగు అంటే ఎవరు?

1) మాండాలికాలు అంటే ఏమిటి? నాలుగు ఉదాహరణలు ఇవ్వండి.

ఒకటే భాష ను ఆయా ప్రాంతాలలో మాట్లాడే యాసను మాండలికం అని అంటారు...

1) ఉభయ గోదావరి జిల్లాల యాస.
2) నెల్లూరి యాస
3) తెలంగాణా యాస
4) శ్రీకాకుళం యాస.

బుడుగు అంటే ఎవరు?

1) బుడుగు శ్రీ ముళ్ళపూడి వెంకటరమణగారి కలం నుండి వెలువడిన గొప్ప హాస్య రచన...
2) శ్రీ బాపు గారి బొమ్మల ద్వారా బుడుగు (ఒక పిల్లవాడి) భాష, అల్లరి, ఆలోచనలు మరియు ప్రవర్తనలను శ్రీ ముళ్ళపూడి వెంకటరమణగారు తన హాస్య రచనతో పాఠకులందరిని ఎంతో అలరించారు...
3) ముళ్ళపూడి సాహితి సర్వస్వంలో 3వ సంపుటం బాల రమణీయం 'బుడుగు'...

**శ్రీమతి షామీర్ జానకి దేవి, హైద్రాబాద్**

**ఈ మాసపు విజేత శ్రీమతి షామీర్ జానకిదేవి గారికి ప్రత్యేక బహుమతి అందచేయబడుతుంది.**

❖❖❖❖❖



# అమ్మ

**శ్రీ రాచకొండ మల్లికార్జున రావు, సిడ్నీ**

ప్రతి తెలుగు వాచకంలోను మొట్ట మొదట కనిపించే పదం "**అమ్మ**".

ఇటీవల దాన్ని "అంమ" అని రాస్తున్నారని ఒక వ్యక్తి "Facebook Comments" లో వాపోవడం చూసాను. అలా రాస్తున్నారని నాకు తెలిసింది అప్పుడే! ఇది నిజంగా దౌర్భాగ్యం అనడంలో ఏమాత్రం సందేహంలేదు. వారి ప్రజ్ఞను ఏమని పొగడాలో మీ ఊహకి వదిలేస్తాను.

కొంచం పరిశీలించి చూస్తే "అమ్మ" అనే పదంలోని "అ", "మ" మాత్రలు ఓంకారంలోని (అ-ఉ-మ) ఒకటి, మూడు మాత్రలను పలుకుతాయి. గమనిస్తే "అ" తర్వాత "మ్మ" పలకడానికి అతి స్వల్ప వ్యవధి (ప్రణవంలో ఉకారంలాగ) పడుతుంది. అందుకనే నేమో ప్రణవానికి అతి దగ్గరగా ఉండే "అమ్మ" అన్న పిలుపులో అంత మాధుర్యం! తల్లిని "అమ్మ" అన్న పిలుపుతో పిలవాలి. దానిలో ఓంకారాన్ని అప్రయత్నంగా మన నోట ధ్వనిస్తుంది.

తెలుగు లిపిలో "ఌ ౡ" లు కనుమరుగయ్యాయి. తెలుగులో ఈ రెంటిని వాడే పదాలు అతి తక్కువ. అందువల్ల అవి వాడుకలో లేకపోయినా అంత నష్టం లేదేమో!

తెలుగులో ఫార్సీ, ఉర్దూ, ఆంగ్లము మొదలైన పదాలు అనేకం చేరాయి. Father, Fatima వంటి పదాలకు ***ఫాదర్, ఫాతిమ*** అని "ఫ" ని వాడుతున్నాం. దాన్ని "f" సౌండ్ గా పలకడం అలవాటైపోయింది. పైగా *ఫలితము* వంటి తెలుగు పాదాలని కూడా *falitamu* అని పలికేస్తుటాం. అది దురదృష్టం.

CP Brown గారు ప్రవేశపెట్టిన "చే జే" ల ఉపయోగం లేదని కొందరి వాదన. వాటి ఉపయోగం ఎంతైనా ఉంది. ముఖ్యంగా తెలుగులో చేరిన అన్య భాషా పదాలను పలకాలంటే అవి ఎంతో అవుసరం. ఉదాహరణకి Nizam అన్న పదాన్ని "నిజే◌ా◌ం" అని రాయాలి.

అలాగే కొన్ని తెలుగు పదాలలో కూడా "చే జే" లకు స్థానం ఎంతైనా ఉంది. ఉదాహరణకి "చేక్కని చుక్క", "చేల్లని జే◌ాబిల్లి", "జేల్లెడ". వీటిని వాడకపోతే మనం రాసే అక్షరాలకి వాటిని పలికే విధానానికి పొంతన ఉండదు. అలా పొంతన లేకపోవడం తెలుగు భాష మూల సూత్రానికే (ఎలా రాసామో అలాగే పలకడం, ఎలా పలికామో అలాగే రాయడం) విరుద్ధం. పై పదాలను "చక్కని చుక్క", "చల్లని జాబిల్లి", "జల్లెడ" గా రసి "చ"ను "చంప" లో "చ" లాగ "జ"ను "జడ" లో "జ" లాగ పలకండి. ఉచ్చారణలో భేదాలు మీరే గమనించగలరు.

తెలుగు అక్షరాలలో అతి తక్కువ అవగాహన ఉన్న అక్షరాలు అనునాసికాలు. అవి ప్రతి వర్గంలో చివర వచ్చే అక్షరాలు – **ఙ ఞ ణ న మ.**

"కందిపప్పు" అని రాసినపుడు, గమనించండి "కం(kam)-ది-ప-ప్పు" అని పలకము. అంటే ఇక్కడ రాసినదానికి, పలికిన దానికి పొంతనలేదా? తప్పకుండా ఉంది. ఎందుకంటే పూర్ణానుస్వరాన్ని (సున్నాను) ఆ వర్గంలో ఉన్న అనునాసికంగా పలకాలి. అంటే కందిపప్పు అని చదివినపుడు మనకు తెలియకుండానే **కఙ్దిపప్పు** అని పలుకుతాము. "**ఙ**" క-వర్గంలోని అనునాసికం.

అలాగే "చంటిపాప" ని **చఞ్టిపాప** అని (చ-వర్గంలోని అనునాసికం "**ఞ**" తో);

"టంగుటూరు" ని **టఙ్గుటూరు** అని (ట-వర్గంలోని అనునాసికం "**ణ**" తో);

"తండ్రి" ని **తన్డ్రి** అని (త-వర్గంలోని అనునాసికం "**న**" తో);

"పందిరి" ని **పమ్దిరి** అని (ప-వర్గంలోని అనునాసికం "**మ**" తో). పన్దిరి అని పలకడం పరిపాటి. అది వ్యాకరణ రీత్యా సరికాదు.

అలా పూర్ణానుస్వరాన్ని ఆ వర్గంలోని అనునాసికంగా పలుకుతాము.

తెలుగు భాషలో silent అక్షరాలు లేవు, వర్ణక్రమం ముఖ్యం. ఎలా రాసామో అలాగే పలకాలి. ఎలా పలికామో అలాగే రాయాలి. అందుకే అక్షరాలు, గుణింతాలు, ఒత్తులు, ద్విత్వాలు, సంయుక్తాలు స్పష్టంగా పలకాలి. పలికిన ప్రతి శబ్దానికి తగ్గట్టుగా రాయాలి. అలాగే రాసిన ప్రతి అక్షరాన్ని అదే వరుసలో అన్నీ శబ్దాలు పలకాలి. ఈ సూత్రాలని గమనించండి, తెలుగు మాధుర్యాన్ని ఆస్వాదించండి.

❖❖❖❖❖



**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

**INDAUS IMMIGRATION**

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

**What we do for Students**

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com

# వాహిని పాఠకుల స్పందన

**జయరవిచంద్రమూర్తి.సిడ్నీ J.P**

మనసులోమాటను రాయాలనిపించింది.
శ్రీమతి విజయ గొల్లపూడి వాహిని సంపాదకురాలుగా చక్కటి విషయాలను అందజేయటం ముదావహం. నేను చాలా ఇష్టపడేది సంపాదకీయం..దీనిని చక్కటి తెలుగులో ప్రతీ మాసం జరిగిన జరగబోయే కార్యక్రమాలపై సమీక్ష లతో పాటు సామాజిక స్ఫూర్తిని కలిగించేలా ప్రతిబింబచేస్తున్న శ్రీమతి విజయ గొల్లపూడి కి అభినందనలు.

**శ్రీమతి పామీరు జానకీ దేవి, హైదరాబాదు**

ఈ నెల వాహిని సంపాదకీయంలో 'భారతీయుల శక్తివంతమైన ఆయుధం భగవన్నామ స్మరణ' అంటూ, విదేశాలలో ఉంటూ కూడా మన సంస్కృతి సంప్రదాయలను పాటిస్తున్న మన  సంపాదకులు శ్రీమతి విజయగారు గుర్తు చేయటం బాగుంది... భగవంతుడు నడయాడిన నేల మన భారత దేశం... కపిధ్వజుని పేరు గురించి ఇచ్చిన వివరణ బాగుంది...
ఎన్నో విషయాలు తెలియజేస్తున్న భగవద్గీత విజ్ఞానదాయకంగా ఉన్నది... సమయం ఎవరి కోసం ఆగదని తన కవితలో పద్మజ గొల్లపూడి గారు బాగా చెప్పారు... శ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి ప్రవచనాల విశేషాలు మరియు వారి సన్మాన విశేషాలు, చిత్రాలు కనువిందు చేసాయి... మానవుని మేధను పరీక్షిస్తున్న కొరోనాను సమీక్షించిన విధానం బాగుంది...
శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారి తెలుగు భాష గొప్పదనం బాగుంది... శ్రీమతి పొత్తూరి విజయలక్ష్మిగారి 'నిండు కుటుంబం' తెలుగువారి అభిమానాలు ఎలా ఉంటాయో తెలియజేసింది... 'చిన్న చూపు' లో పసిపిల్లల నిజాయితి ఎలా ఉంటుందో శ్రీ రాచకొండ మల్లికార్జునరావుగారు బాగా చెప్పారు... విదేశాలలో ఇమడలేని ప్రవాసాంధ్రుల బాధ, వారి కోసం ఎదురుచూసే తలిదండ్రుల ఆవేదన చక్కగా కళ్ళకు కట్టినట్లుగా వ్రాసిన శ్రీ పెయ్యేటి రంగారావుగారి 'తల్లీ ప్రకృతి' చాలా బాగుంది... చిట్టెస్ రాజుగారు ఆపకుండా నవ్వించారు... రవి వర్మగారి చిత్రాలు బాగున్నాయి... వెరసి ఆద్యంతం చదివించింది వాహిని... గ్రేట్...

❖❖❖❖❖

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

# MOST SECURE SAFE DEPOSIT BOXES

## OWNED & OPERATED BY INDUSTRY EXPERTS

Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



**PH: 02 8326 7907**

aravaults.com.au

# సంగీత నాదామృతం

డా. పద్మ మల్లెల, సిడ్నీ



సంగీతమహారాజ్ఞి శ్రీమతి ఎం.ఎస్.సుబ్బలక్ష్మి

ఇక తాళదశ ప్రాణాలలో తరువాతదైన గ్రహ ప్రాణం గురించి తెలుసు కుందాం. గ్రహము అనగా ఒక సంగీత రచన ఒక తాళ ఆవర్తనం లో ఏ క్రియ లో మొదల వుతుందో తెలుపుతుంది. ఇది రెండు రకాలు ఒకటి సమ గ్రహము మరి యు రెండవది విషమ గ్రహం. సమ గ్రహం అంటే తాళం సంగీత రచన ఒకే సారి మొదలవుతాయి. విషమ గ్రహం అంటే తాళం మరియు సంగీత రచన ముందు

వెనకలుగా మొదలవటమన్న మాట. కనుక ఇది తిరిగి రెండు రకాలు. అతీత గ్రహము మరియు అనాగత గ్రహము. అనాగత గ్రహంలో ముందు తాళం మొద లయ్యి సంగీత రచన తరువాత మొదలవుతుంది. అదే అతీత గ్రహంలో పాట ముందు మొదలయి తాళం తరువాత మొదలవుతుంది. ఉదాహరణకి మనకి అందరికి చిర పరిచిత మయిన ఎందరో మహానుభావులు అనే త్యాగరాజ స్వామి

వారి పంచరత్న కృతి అనాగత గ్రహంలో ఉంది. సాధించెనే అనే ఆరభి రాగంలోని ఇంకొక పంచరత్న కృతి పైన వివరించబడిన సమ గ్రహంలో ఉంది. ఇక ఆరగింపవే అనే తోడి రాగంలోని త్యాగరాజ కృతిలో అనుపల్లవి పైన పేర్కొన్న అతీత గ్రహ ఆరంభానికి ఉదాహరణ.

తరువాత తెలుసుకొనవలసిన ప్రాణం అంగ ప్రాణం. అంగం అంటే భాగ ము కనుక తాళంలో ఉండే భాగాలను అంగాలు అంటారు. అయితే వీటి గురించి

ముందు సంచికలలో వివరించినప్పటికీ ఇక్కడ ఒకసారి క్లుప్తంగా మళ్ళీ చర్చించు కుందాం. తాళానికి ప్రస్తుతం వాడబడుతున్న 3 అంగాలు లఘువు, ధృతము మరి యు అనుధృతము.ఈ మూడింటినీ త్రయంగములంటారు. వీటికి గురువు, ప్లుతము

కాకపాదము అనునవి చేర్చి మొత్తం తాళానికి షడంగములుంటాయి.అయితే ఈతరు వాత పేర్కొన్న 3 అంగాలు వాడుకలో లేవు కనుక వాడుకలో ఉన్న3 అంగముల వివరణ తెలుసుకుందాం. అవి లఘువు అనగా ఒక దెబ్బ మరియు వేళ్ళ ఎంపిక ఇక ధృతము అనగా ఒక దెబ్బ మరియు ఉసి. ఉసి అనగా చేతిని తిప్పి విసరటం. ఇక మూడవ అంగం అనుధృతము అంటే ఒక్క దెబ్బ మాత్రమే ఉంటుంది. ఈ దెబ్బ

అనే అంగాన్ని సాంకేతికంగా ఘూత అంటారు. ఇక సర్వ సాధారణంగా వాడబడే ఆది తాళంలో ఒక లఘువు రెండు ధృతములు ఉంటాయి.ఇక షడంగముల క్రియల వివ
రాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1) అనుధృతము ―― ఒక ఘూత ――- ఒక అక్షర కాలము
2) ధృతము ――― ఒక ఘూత మరియు విసర్జితము ――― రెండు అక్షర కాలాలు
3) లఘువు ―――- ఒక ఘూత మరియు వేళ్ళు లెక్క ―― అక్షరకాలం లఘువు యొక్క జాతి తో నిర్దేశింప పడుతుంది.
4) గురువు ――― 4 అక్షర కాలాలు కల ఒక ఘూత మరియు అర చేతిని మూసి కుడినుంచి ఎడమకు 4 అక్షర కాలలాలకు తిప్పుట —- 8 అక్షరకాలాలు
5) ప్లుతము ――― పైన గురువుకు కల అంగాలను చేసి తరువాత మూసిన చేతిని తిరిగి ఎడమ నుంచి ఎడమకు కూడా త్రిప్పుట ―― 12 అక్షరకాలాలు
6) కాకపాదము ――- చేతిని పైకి క్రిందికి తరువాత ఎడమకు కుడికి 4 అక్షరకాలాలకు సరిపడ విసరుట ――― 16 అక్షరకాలాలు.

తాళ దశ తరువాత ప్రాణాలలో తరువాతది కళా ప్రాణము. ఇక్కడ ఒక విషయం ఇప్పటి ఆంగ్ల భాష ప్రభావం ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో ప్రధానమైన చిక్కు ఏమి టంటే 'కాల' మరియు 'కళ' రెండు kala గానే వ్రాయబడుతున్నాయి కనుక పాఠకు లు ఈ విషయంలో గమనికగా ఉండ వలసినదిగా ప్రార్ధన. కనుక ఇప్పుడు కళా ప్రాణం గురించి తెలుసుకుందాం. ఈ ప్రాణం ప్రకారం తాళం లో ఒక క్రియ ఎన్నిసార్లు
రావాలో తెలియ పరుస్తుంది. ఇది మూడు రకాలు. ఏకకళ, ద్వికళ మరియు చతుష్కళ. ఏకకళ అంటే ఒక క్రియ ఒకసారి వేయడం, ద్వికళ అంటే రెండుసార్లు మరియు చతుష్కళ అంటే 4 సార్లు. అయితే ప్రస్తుతం ఏకకళ ద్వికళ మాత్రమే వాడుకలో ఉంది. చతుష్కళ దరిదాపుగ మరుగున పడిపోయిందనే చెప్పుకోనచ్చు.
ఇకమిగతా 4 ప్రాణాలను గురించి వచ్చే సంచికలో తెలుసుకుందాం.

ఇక ఇప్పుడు త్యాగరాజస్వామి వారి కీర్తన గురించి చర్చించుకుందాం.జ్నా +న మొసగరాదాఅనే పూర్వీకళ్యాణి రాగ కీర్తన లోని విషయాలను పరిశీలిద్దాం.
ముందుగా కీర్తన సాహిత్యం
పల్లవి:
జ్నా +న మొసగ రాదా గరుడ గమన వాదా
అనుపల్లవి:
నీ నామముచే నా మది నిర్మలమైనది సు జ్నా +న
చరణం:
పరమాత్ముడు జీవాత్ముడు పదునాలుగు లోకములను
సురకిన్నెర కింపురుషులు నారదాది మునులు గొలువ


పరిపూర్ణ నిష్కళంక నిరవధి సుఖ దాయకా

వర త్యాగరాజార్చిత వారము తాననే జ్ఞా+న మొసగ రాదా.

ఈ కీర్తన లో ముందుగా పల్లవిలో ప్రశ్నార్థకం అనే కవితా సొబగు కన పడుతుంది. ఇంకా అర్థం పరంగా త్యాగరాజ స్వామి రాముని తనకి పర మార్ధ తత్వాన్ని ప్రసాదించమనే అభ్యర్ధన కనపడుతుంది. అనుపల్లవి లో ఎందుకు స్వామి తనకు పరమార్ధ తత్వాన్ని ప్రసాదించాలో కారణం చెప్ప టం కనపడుతుంది. అది ఏమిటంటే నీ నామముచే అంటే పరమాత్ముడి నామ స్మరణంతో మది నిర్మలమైంది కనుక పరమ పదమైన మోక్ష తత్వాన్ని ప్రసాదించ మని వేడుకొంటూ ప్రశ్నిచటం కనబడుతుంది. చరణంలో పదునాలుగ లోకాలలోని దేవతలు మొదలుగా గల వారందరూ మరియూ త్యాగరాజు ఉపాసించే పరిపూర్ణ మైన, నిరవధిక సుఖమైన మోక్షం కూడా ఆ శ్రీ హరి అవతారమయిన రామచంద్రుడనే పరతత్వాన్ని ప్రసాదించ మని వేడుకొనటమే ఆకృతి యొక్క లక్ష్యమనే విషయం గమనార్హం. ప్రపంచం ప్రస్తుతమున్న పరిస్తితికి ఇటువంటి పరమార్ధమైన దైవ ధ్యానం సంగీత సేవతో అందరూ మానసోల్లాసంతో హాయిగా ఉండాలని ఆశిస్తూ వచ్చే సంచికలో కలుసుకుందాం.

'జ్ఞానమొసగరాదా' అనే శ్రీ త్యాగరాజస్వామివారి కీర్తనను శ్రీ టి.ఎం. కృష్ణ గళంలో ఈ లింకు ద్వారా వినండి.

https://www.youtube.com/watch?v=assHJe8eEVw




# యుద్ధం



- డా॥ వై. రామకృష్ణారావు
8985743964

ఏ కన్నూ దుఃఖాశ్రువులు రాల్చని
అంతిమ పరిణామమే నిజమైన యుద్ధం.
ఆయుధ విస్ఫోటనాల సమరంలో
సంహారం అనివార్య భౌతికవాస్తవం.
కుటుంబాల కన్నీళ్ళు కఠోర వాస్తవం.
విజయం, పరాజయం, అనుభూతులే, ఆభాసాలే!
ఇప్పుడు మానవుడి ఉనికి
మందుపాతరమీద నిలబడి ఉంది.
కనబడని కణం చేరి
మరణభేరి మ్రోగిస్తున్నది.
ఈ క్షణాన ప్రతి శ్వాసలో ఒక భయసంకేతం.
ప్రతి స్పర్శలో ఒక అనుమానభూతం.
తుపాకికి భయపడని వీరుడు
తుమ్ముకు హడలిపోతున్నాడు!.
ఇప్పుడు కుమిలి చస్తున్నది మనిషే
మరుగున దాగిన మానవుడి ఉనికి
ప్రకృతితో పారవశ్యగీతం పాడిస్తున్నది.
నీలాకాశం స్వచ్ఛకౌముదితో దరహాసిస్తున్నది.
వీధి ప్రక్క ధూళి మూసి జరాభారంతో
క్రుంగిపోయిన తరువు
వసంత వైభవంతో పచ్చగా పలకరిస్తున్నది
ఇప్పుడు తెలిసింది
మనిషి ప్రకృతికి ఎంత శత్రువో.
కలిసిమెలిసి బ్రతకాల్సిన నెచ్చెలితో చెలగాటం
విలయహేతువని తలకెక్కింది.
ఇకమీదట మూతబడాల్సినవి ఆయుధశాలలు
తెరుచుకోవలసినవి పరిశోధనశాలలు
ఇక మనందరం యుద్ధనిర్వచనాన్ని మార్చి రాసుకోవాలి.
ఈ కరోనా విషకణాన్ని సంహరిస్తే
ఏ కన్నూ దుఃఖాశ్రువులు రాల్చదు.
ఇప్పుడర్థమయింది! యుద్ధమంటే ఇదే!


SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145



# కామేశ్వరి



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra times are finishing and Varjyam times are start to finish - Standard or Daylight Saving Time (AEST/NZDT) as applicable in Australia.

## మే 2020

శ్రీ శార్వరి వైశాఖ శు అష్టమి నుండి జ్యేష్ఠ శు నవమి వరకు

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & కల్రా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>రా - 16:30 to 18:30 | **31** జ్యేష్ఠ<br>శు అష్టమి 0:24<br>శు నవమి 22: 4<br>పుబ్బ 9:10<br>వ 15:53 - 17:22 | **3**<br>శు దశమి 13:30 మఖ 4: 9 వ 11:29 - 12:56 | **10**<br>బ తదియ 12:28 జ్యేష్ఠ 9:35 వర్జ్యం లేదు | **17**<br>బ దశమి 17: 6<br>పూర్వాభాద్ర 18:30<br>వర్జ్యం లేదు | **24** జ్యేష్ఠ<br>శు పాడ్యమి 4:43<br>రోహిణి 9:23 వ 0:50 - 2:33 వ 15:17 - 16:58<br>గ్రీష్మ ఋతువు |
| **సోమ**<br>రా - 7:30 to 9:30 | Sydney<br>Sun Rise Set<br>1 6:30 17:13<br>8 6:35 17:07<br>15 6:41 17:01<br>22 6:46 16:57<br>29 6:50 16:54 | **4**<br>శు ఏకాదశి 10:34<br>పుబ్బ 2:7<br>ఉత్తర 23:47<br>వ 8:37 - 10: 4 | **11**<br>బ చవితి 11: 3<br>మూల 8:44<br>వ 7:11 - 8:44<br>వ 18:18 - 19:53 | **18**<br>బ ఏకాదశి 19:32<br>ఉత్తరాభాద్ర 21:25<br>వ 5:16 - 7:4 | **25**<br>శు విదియ 5:28<br>మృగశిర 10:38<br>వ 19:22 - 21: 2 |
| **మంగళ**<br>రా - 15:00 to 16:30 | Melbourne<br>Sun Rise Set<br>1 7:27 17:09<br>8 7:31 17:08<br>15 7:34 17:07<br>22 7:36 17:08<br>29 7:37 17:11 | **5**<br>శు ద్వాదశి 7:12<br>హస్త 21: 4<br>వ 7:14 - 8:40 | **12**<br>బ పంచమి 10:22<br>పూర్వాషాఢ 8:38<br>వ 16:55 - 18:34 | **19**<br>బ ద్వాదశి 21:55<br>రేవతి పూర్తి<br>వ10:56 - 12:44 | **26**<br>శు తదియ 5:48<br>ఆరుద్ర 11:36<br>వ 23:47 - 1:25 |
| **బుధ**<br>రా - 12:00 to 13:30 | Festivals & Holidays<br><br>06 – Nrusimha Jayanti | **6**<br>శు త్రయోదశి 3:45<br>చిత్ర 18:16<br>వ 4:8 - 5:33<br>వ 23:15 - 0:41 | **13**<br>బ షష్ఠి 10:24<br>ఉత్తరాషాఢ 9:28<br>వ 13:43 - 15:24 | **20**<br>బ త్రయోదశి పూర్తి<br>రేవతి 0:27<br>వ 22:41 - 0:28 | **27**<br>శు చవితి 5:37<br>పునర్వసు 11:59<br>వ 19:58 - 21:33 |
| **లక్ష్మి**<br>రా - 13:30 to 15:00 | | **7**●<br>శు చతుర్దశి 0: 9<br>శు పూర్ణిమ 20:38<br>స్వాతి 15:37<br>వ 20:38 - 22: 4 | **14**<br>బ సప్తమి 11:17<br>శ్రవణం 10:55<br>వ 15:16 - 17: 0 | **21**<br>బ త్రయోదశి 0: 8<br>అశ్విని 3: 8<br>వ 13:42 - 15:27 | **28**<br>శు పంచమి 5: 0<br>పుష్యమి 11:55<br>వర్జ్యం లేదు |
| **శుక్ర**<br>రా - 10:30 to 12:00 | **1** వైశాఖ<br>శు అష్టమి 17:52<br>పుష్యమి 6:23<br>ఆశ్లేష 5:38<br>వ 5:59 - 5:56<br>వ 18:26 - 20: 2 | **8**<br>బ పాడ్యమి 17:24<br>విశాఖ 13: 7<br>వ 16:46 - 18:13 | **15**<br>బ అష్టమి 12:52<br>ధనిష్ఠ 13:0<br>వ 21: 0 - 22:46 | **22**●<br>బ చతుర్దశి 2: 5<br>భరణి 5:33<br>వ 18:38 - 20:22 | **29**<br>శు షష్ఠి 3:50<br>ఆశ్లేష 11:31<br>వ 0:30 - 2:4<br>వ 23: 2 - 0:34 |
| **శని**<br>రా - 09:00 to 10:30 | **2**<br>శు నవమి 15:58<br>ఆశ్లేష 5:38<br>వ 16:54 - 18:24 | **9**<br>బ విదియ 14:40<br>అనురాధ 11:1<br>వ 16:17 - 17:47 | **16**<br>బ నవమి 14:47<br>శతభిషం15:40<br>వ 22:49 - 0:37 | **23**<br>బ అమావాస్య 3:35<br>కృత్తిక 7:43<br>వర్జ్యం లేదు | **30** జ్యేష్ఠ<br>శు సప్తమి 2:22<br>మఖ 10:33<br>వ 18: 6 - 19:36 |

sruthi smruthi purananam aalayam karunalayam |
namami bhagavadpada sankaram loka sankaram ||

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**



*Artist's Impression*

Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Price as at 28/6/2018 until sold.

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం: సితార

సంగీతం: ఇళయరాజ

సాహిత్యం: వేటూరి సుందరరామమూర్తి

గానం: శ్రీ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, శ్రీమతి యస్ జానకి

జిలి బిలి పలుకుల చిలిపిగ పలికిన

ఓ మైనా మైనా

కిల కిల నగవుల వలపులు చిలికిన

ఓ మైనా మైనా

మిల మిల మెరిసిన తార

మిన్నుల విడిన సితార

మిల మిల మెరిసిన తార

మిన్నుల విడిన సితార

మధువుల పెదవుల మమతలు విరిసిన

ఓ మైనా ఓ మైనా

కలలను పెంచకు కలతను దాచకు

ఏమైనా ఓ మైనా

జిలి బిలి పలుకుల చిలిపిగ పలికిన

ఓ మైనా మైనా

కిల కిల నగవుల వలపులు చిలికిన

ఓ మైనా మైనా

అడగను లే చిరునామా ఓ మైనా ఓ మైనా

చిరునవ్వే పుట్టిల్లు నీకైనా నాకైనా

తారలకే సిగపువ్వా తారాడే సిరి మువ్వ

తారలకే సిగపువ్వా తారాడే సిరి మువ్వ

హరివిల్లు రంగుల్లో వర్ణాలే

చిలికిన చిలకవు ఉలకవు పలకవు

ఓ మైనా ఏమైనా

జిలి బిలి పలుకుల చిలిపిగ పలికిన

ఓ మైనా మైనా

ఉరుములలో అలికిడిలా వినిపించే ఈ మైనా

మెరుపులలో నిలకడగా కనిపించే ఈ మైనా

ఎండలకే అల్లాడే వెన్నెలలో త్రినీడ

ఎండలకే అల్లాడే వెన్నెలలో త్రినీడ

వినువీధి నీడల్లో రాగంలా

ఆశల ముంగిట ఊహల ముగ్గులు

నిలిపేనా ఏమైనా

జిలి బిలి పలుకుల చిలిపిగ పలికిన

ఓ మైనా మైనా

తొలకరి వయసుల మినుగురి సొగసుల

ఈ మైనా మైనా

మిల మిల మెరిసిన తార

మిన్నుల విడిన సితార

గుడికే చెరని దీపం

పదమటి సంధ్యారాగం

మధువుల పెదవుల మమతలు విరిసిన

ఓ మైనా ఓ మైనా

చుక్కలు అందక దిక్కుల

దాగిన నేనెలే ఆ మైనా

జిలి బిలి పలుకుల చిలిపిగ పలికిన

ఓ మైనా మైనా

తొలకరి వయసుల మినుగురి సొగసుల

ఈ మైనా మైనా

https://www.youtube.com/watch?v=yJNSkGafGJw

❖❖❖❖❖





# మహానటుడు



తెలుగు తెరకు ఆయనో మకుటం లేని చక్రవర్తి. తరాలు మారినా మరిచిపోలేని మహానటుడు. తెలుగువారికి రాముడు, కృష్ణుడు అంటే ఆయనే గుర్తుకొస్తారు. నవరసాలు అలవోకగా పండించగల దిట్ట. పౌరాణికం.. జానపదం.. సాంఘికం... పాత్ర ఏదైనా, సంభాషణలు ఎలాంటివైనా అద్భుత నటనతో రక్తి కట్టించడంలో నందమూరి తారక రామారావును మించిన వారు లేరు. అందుకే ఆయన విశ్వ విఖ్యాత నటసార్వభౌముడయ్యారు. తెలుగు పరిశ్రమలో అగ్రకథానాయకుడిగా నీరాజనాలందుకున్నారు. కేవలం కళారంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ అడుగిడి ప్రజలకు తనవంతు సేవచేసి తెలుగు ప్రజల మదిలో ఆరాధ్య దైవమయ్యారు నందమూరి తారక రామారావు. 1923 మే 28న ఆయన జయంతి. తెలుగువారికి 'అన్నగారు'గా, 'ఎన్టీఆర్'గా సుపరిచితులైన ఆయన, తెలుగు, తమిళం, హిందీ భాషల్లో కలిపి దాదాపు 400పైగా చిత్రాల్లో నటించారు. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాల్లో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి ప్రేక్షకులను మెప్పించిన ఆయన, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగువారి హృదయాల్లో ఆరాధ్య దైవంగా నిలిచిపోయారు. ఎన్టీఆర్ తన 44 ఏళ్ల సినిమా జీవితంలో 186 సాంఘికాలు, 13 చారిత్రకాలు, 55 జానపద, 44 పౌరాణిక సినిమాలు చేశారు. ఆ మహానటునికి వాహిని మాసపత్రిక నీరాజనాలు అర్పిస్తోంది.

❖❖❖❖❖





**బాలవాహిని**

## వారాల పాట

*vArAla pATa*

ఆదివారం నాడు - అరటి మొలచింది

*AdivAram nADu - araTi molachindi*

సోమవారం నాడు - సుడివేసి పెరిగింది

*sOmavAram nADu - suDivEsi perigindi*

మంగళవారం నాడు - మారాకు తొడిగింది

*mangaLavAram nADu - mArAku toDigindi*

బుధవారం నాడు – పొట్టిగెల వేసింది

*budhavAram nADu – poTTigela vEsindi*

గురువారం నాడు – గుబురులో దాగింది

*guruvAram nADu – guburulO dAgindi*

శుక్రవారం నాడు - చూడగా పండింది

*SukravAram nADu - chUDagA pamDindi*

శనివారం నాడు - చక చకా గెల కోసి


*SanivAram nADu - chaka chakA gela kOsi*

అందరికి పంచాం – అరటి అత్తాలు

*andariki pamchAm –araTi attAlu*

అబ్బాయి అమ్మాయి - అరటి పండిదిగో!

*abbAyi ammAyi - araTi pamDidigO!*


SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au


BIRYANI HOUSE
PARADISE
Biryani House
BIRYANI HOUSE
14 George Street North Strathfield
Open 7 Days for Lunch and Dinner
Call us : 0297635282

❖❖❖❖❖

08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android** | **iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**

**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్ధికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖






❖❖❖❖❖


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

# తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School

**We provide:**

- Caring teachers
- Personal attention
- Attractive learning activities
- Outcomes based teaching

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2020 starting on Sun, 2-Feb-2020.

**Our Schools:**

- Strathfield South PS
- Hambledon PS (Quakers Hill)
- Darcy Rd PS (Wentworthville)
- Eastwood PS
- Beaumont Hills PS (Kellyville)

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org

# అమర భ్రమరావతి కథ..ఏమో?

శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

(ఈ కథాకాలం 2015. ప్రభుత్వం మారినా అప్పటికీ, ఇప్పటికీ రాజధాని అమరావతి కథ అలాగే ఉండడం లో పెద్ద ఆశ్చర్యం లేదు)

గత అక్టోబర్ 22, 2015 రోజున ఇటు అమెరికాలో మా ఇంట్లో ఒకటీ, అటు పవిత్ర ఆంధ్ర ప్రదేశ్ లో మరొకటీ రెండు విభిన్నమైన చారిత్రక ఘటనా సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఘటన కీ సంఘటన కీ తేడా ఉంది కదా. అదేమిటంటే అంటే గత అనేక నెలల నుంచీ "ఇండియా ఈజ్ ఇందిరా ...ఇందిరా ఈజ్ ఇండియా" టైపులో కేవలం "బాబు అంటే ఆంధ్రా – ఆంధ్రా అంటే బాబే" లాగా చెలామణీ అవుతూ ఉన్న ఆయన నోట అమరావతీ, సింగపూరూ, జపాన్ల జపం తప్ప మరో మంత్రం వినపడ లేదు. అన్ని మంచి పనులకీ "నేను", మిగతా వాటికి "వాళ్ళు" అనే మంత్రం కూడా పదే, పదే వినపడుతూనే ఉంది. ఆ మంత్రాలకి పరాకాష్ట నూతన రాజధాని కి శంఖు స్థాపన మహోత్సవం అక్టోబర్ 22 నాడు. అయితే ఇది నిజంగానే చారిత్రక సంఘటన.

బాబు గారి మాటల్లోనే చెప్పాలంటే 16 వేల గ్రామాల నుండి పసుపు వస్త్రాలలో పట్టుకొచ్చిన మన "పవిత్ర మట్టి" నీ, పసిడి రంగు చెంబులలో "పవిత్ర నీటి" నీ, దేవాలయాలు, చర్చిలూ, మసీదులూ నేనెప్పుడూ పేరు కూడా వినని ఇతర మతాల పుణ్య క్షేత్రాల నుంచి పసుపు వాహనాలలో తెప్పించిన పుట్ట మట్టినీ, రసాయనాలతో శుభ్రం చేసి అపవిత్రం చెయ్యని కోనేల నీళ్ళనీ ఒకే సారి కాణీ ఖర్చు లేకుండా చూసెయ్యచ్చు కదా అని నేను అమెరికాలో టీవీ పెట్టగానే మా "యప్" టీవీ "టప్" మని పని చెయ్యడం మానేసింది...ఎందుకంటే మా ఇంటర్నెట్ కనెక్షన్ అధో లోకాల కేసి పారిపోయింది. వోయెన్ బో, ఓ పక్క మోడీ గారి హెలికాప్టర్ వచ్చేసే టైము అయిపోతోంది కానీ ఈ వెధవ ఇంటర్ నెట్ ఎంతకీ తిరిగి రాదే! అంతకీ ఆ ఇంటర్ నెట్ వాళ్ళని పిలిస్తే "అది నొక్కు, ఇది పీకు" అంటూ నా చేత చేత కాని వెధవ పనులు చేయించడమే కానీ కనెక్షన్ రానే లేదు. ఇక ఇలా లాభం లేదు అనుకుని, ఆశలు వదిలేసుకుని, నా జన్మలో మొదటి సారిగా నా ఏపిల్ కంపెనీ వారి సెల్ ఫోన్ లో లైవ్ టీవీ లో అమరావతి శంఖుస్థాపన కార్యక్రమం సుమారు ఐదు గంటలూ చూశాను. ఇక మామూలుగా అయితే ఎక్కడో పది అడుగుల దూరంలో మరో సోఫాలో విడిగా కూచుని 40 అంగుళాల టీవీ చూసే మా క్వీన్ విక్టోరియా కూడా కేవలం మూడు అంగుళాల సెల్ ఫోన్ లో టీవీ చూడాలి కాబట్టి ఆ మూడు గంటలూ నా సోఫాలో అతుక్కుపోయి నాతో బాటు అమరావతీ శంఖు స్థాపన వైభోగం చూస్తూ రన్నింగ్ కామెంటరీ ఇవ్వడం నా జీవితంలో చారిత్రక ఘటన. ఘటన అంటే "ప్రారబ్దం, ఖర్మ, అలా రాసి పెట్టి ఉంది" లాంటి నానార్థాలు ఉన్నాయి. అంతే కాదు ఇక్కడ "అతుక్కు పోయి" అనగా ఆవిడ అతుక్కుపోయినది నన్ను అనుకుని అపార్థం చేసుకుని నా మీద జాలి పడవద్దనియూ, ఆ అతుకుడు సౌభాగ్యం నా కొత్త సెల్ ఫోన్ అయిన ఏపుల్ 6 S అనే యంత్రానిదే అనియూ గమనించ ప్రార్ధన.

ఘటనా సంఘటనల మాట ఎలా ఉన్నా ఏ మాటకామాటే చెప్పుకోవాలి . ఈ శంఖుస్థాపన తతంగం అంతా నాకు ఒక విషయంలో చూసే సరదా లేకుండా కొంచెం బోరు గానూ, కొన్నింటి లో ఆశ్చర్యం గానూ, మొత్తానికి ఆనందం గానూ ఉంది. ఉంది. బోరు ఎందుకంటే ఆ ఉత్సవంలో లో ఎక్కడా "కలర్" అనేదే లేదు సభ నిర్వహించిన గాయని సునీత తప్ప. కనీసం ఇంకొక్క అందమైన ఆడపిల్ల అయినా కనపడితే ఒట్టు. కానీ ఆ సమయంలో మా మహారాణి గారు చేతి వాటు దూరంలోనే ఉన్న కారణాన ఈ "కలర్ లెస్" సబ్జెక్టు పైకి ప్రస్తావించడం నా ఆరోగ్యానికి క్షేమకరం కాదు కదా అని అప్పుడు నోరు మూసుకుని ఇప్పుడు ఉండబట్ట లేక చెప్పుకుంటున్నాను. ఏది ఏమైనా ఈ అమరావతి రాజధాని శంఖుస్థాపన అంతా బాగా డబ్బున్న ఓ అగ్ర వర్గం ధనవంతుల వారి పెద్ద పండుగ లాగా బాగా జరిగింది, కొంత మంది పరాయి దేశస్తులు, ఎన్నారై ప్రముఖులు, నలుగురైదుగురు సంభావన బ్రాహ్మల తో సహా.

ఎన్నారై లు అంటే గుర్తుకి వచ్చింది. ఓ పది రోజుల క్రితం మా ఇంటి పక్కనే ఉండే రాయ్ చౌదరి అనే బెంగాలీ ఆయన సాయంత్రం వాకింగ్ లో కనపడి "మీ ఆంధ్రా వాళ్ళ నుండి నాకు అమరావతి కి రమ్మనమని ఆహ్వానం వచ్చిందీ. అది మీ సొతు లో కదా. నాకు ఎందుకు పంపించారో తెలీదు కానీ నువ్వు వరల్డ్ ఫేమస్ ఆంధ్రా అనుకుంటా కదా. నువ్వు వెళ్తున్నావా ఇంత ముఖ్యమైన రాజధాని శంఖుస్థాపన కీ" అని అడిగి నా పరువు తీసేశాడు. ఎందుకంటే "నాకు ఆహ్వానం రాలేదు" అని చెప్తే నేను పనికి రాని వాడిని అని వాడికి తెలిసిపోతుంది. అలా అని ఆహ్వానం వచ్చింది కానీ వెళ్ళడం కుదరదు అని అబద్ధం చెప్తే అది నా సుందర వదనార విందంలో కనపడిపోతుంది. పైగా వాడు వివరాలు అడిగితే ఆ ఆహ్వానం లో ఏం రాశారో మనకి తెలీదు కదా! అంచేత "కంగ్రాట్యులేషన్స్ చౌదరీ. యు మస్ట్ గో. ఇట్ ఈజ్ ఎ స్పెషల్ ఇన్విటేషన్ ఫర్ స్పెషల్ పీపుల్ ఓన్లీ" అని మాట దాటేశాను.

ఇక ప్రారంభోత్సవ సభకి విచ్చేసిన పెద్దలందరూ ఆసీనులవగానే నేను గమనించిన ముఖ్యాంశం మోడీ గారు కాషాయం, కేసీఆర్ గారు గులాబీ కండువాలు వేసుకోవడం మర్చిపోయారూ అని. బాబు గారు ఎలాగా కోటు లాంటి పసుపు చొక్కా వేసుకున్నారు కాబట్టి పరవా లేదు. ఎందుకైనా మంచిది అని ఏ రాజకీయ రంగూ లేకుండా రూపొందించిన సరి కొత్త "అమరావతీ కండువాలు" అందరికీ కప్పి గౌరవించారు. "ఇప్పుడు ప్రధాన మంత్రి గారు అమరావతి శంఖుస్థాపన సందర్భంగా ఒక బహుమతి అందజేస్తారు" అని మైకు లోంచి సునీత, సాయి కుమారూ ఉమ్మడి ప్రకటన చెయ్యగానే "హమ్మయ్య. ఇన్నాళ్ళకి ఢిల్లీ నుంచి లక్షల కోట్ల రూపాయల కట్ల పేకేజీ తెచ్చే ఉంటారు. మరి రేవంత్ రెడ్డి లాగా డఫుల్ బేగ్ లో తెచ్చారా, లేక చైనా మేడ్ పెద్ద సూట్ కేసేనా అని స్టేజ్ అంతా వెతుకుతూ నేను చప్పట్లు కొడుతూ ఉంటే నాకు తన ట్రేడ్ మార్కు టెంకిజెల్ల కొట్టి "ఏమిటా వెధవ లేగ దూడ గెంతులూ. ముందు ప్రోగ్రాం చూడు" అని కోప్పడింది మా క్వీన్ విక్టోరియా. తీరా చూస్తే ఆయన మహా కవి శ్రీ శ్రీ గారి పేరు చెప్పి "నేను సైతం" అంటూ కాషాయం గుడ్డ లో తెలుగు వారిని విడదీసి నోట కొట్టిన అదే పార్లమెంట్ మట్టి మరి కొంతా, అది జీర్ణించుకోడానికి రాగి చెంబులో కాసిని యమునా నది నీళ్ళూ అత్యంత వినయంగా ఎదురు చూస్తున్న బాబు గారి చేతిలో పెట్టి "ఆంధ్రాగ్నికి సమిధనొక్కటి ఆహుతి" ఇచ్చారు. బహుమతి అనగానే ఎందుకైనా మంచిదని ఆశగా తన వంతు పేకేజీ కేసి రెడీగా తెలంగాణా చేతులు కూడా చాపడం షురూ చేసిన కేసీఆర్ గారు ఈ మట్టీ మశానం చూసి పరేశాన్ అయి దోనోం హాథ్ వాపస్ లాగేసుకున్నారు. మహా కవి శ్రీ శ్రీ గారి కవితని తప్పు దారిలో ఉపయోగించుకోవడం ఈ ఉత్సవాలలో ఇది మొదటి సారి. ఎందుకంటే పేకేజీ కానీ, ప్రత్యేక హోదా గాని ప్రకటించనందుకు అంధ్రా లో నిజంగానే అగ్ని సమిధలు అంటుకున్నాయి మరి! ఆ సభలో మాట్లాడిన వారిలో సింగపూర్ ఆయన మాట్లాడిన రెండు తెలుగు వాక్యాలూ స్వచ్ఛమైన అమలాపురం భాషలో ఉండగా జపాన్ నుంచి వచ్చిన యెసూకీ తకాసీ గారు డబ్బులు ఇస్తాడో చస్తాడో చెప్పాడో లేదో తెలియ లేదు కానీ జపాన్ భాషలో అడ్డమైన తిట్లూ తిట్టాడేమో అనే అనుమానం వచ్చేసింది నాకు. అఫ్ కోర్స్, మన వెంకయ్య నాయుడు గారు మోదీ గారి ఉపన్యాసానికి తెలుగు అనువాదం లాగా పక్కనుంచి ఓ అమ్మాయి అవన్నీ ఒదిలేసి మనకి నచ్చే ఇంగ్లీషు భాషలో అనువాదం చేసింది అనుకోండి. అది వేరే విషయం.

ఆ తరవాతే అనుకుంటాను.. అసలు సిసలు శంఖు స్థాపన కార్యక్రమం జరిగింది, అంత వరకూ ఎక్కడ చూసినా నల్ల మనసులు కప్పిపెట్టుకుని తెల్ల చొక్కాలు వేసుకున్న రాజకీయ నాయకులూ, ఎప్పుడు ఈ శంఖు స్థాపన పూర్తి అవుతుందా, ఎప్పుడు సింగపూర్ వాళ్ళని పాపాల భైరవులుగా ముందు అడ్డం పెట్టుకుని వెనకాల గ్రంధం నడిపిద్దామా అని భూవ్యాపారులూ, బిల్డింగులు కట్టే వాళ్ళూ, రోడ్డు కాంట్రాక్టరులూ మొదలైన రాబందులూ, సూటూ & బూటూ వేసుకుని ఎప్పుడు అమరావతి పూర్తి అవుతుందా, ఎప్పుడు పెట్టుబళ్ళు పెట్టి, అందరికీ ఉద్యోగాలు ఇచ్చేసి, దారిద్ర్యం రూపు మాపేసి, ఆంధ్ర ప్రదేశ్ ని ఉద్ధరించేద్దామా అని ఎంతో తహ తహ లాడుతున్న హార్డ్ వేరూ, సాఫ్ట్ వేరూ బాపతు అగ్ర వర్గాల వ్యాపారవేత్తలూ, వీళ్ళ దరిదాపులలోకి మామూలు జనం రాకుండా కాపలా కాయడానికి సవా లక్ష మంది పోలీసులూ ..ఇలా అమరావతి నగరం నడిబొడ్డులో ఉండదగ్గ ఐశ్వర్యవంతులే వేదిక దగ్గరగా కనపడ్డారు.

అందరి గొప్ప వాళ్ళ కాళ్ళ దగ్గర మధ్యలో, అన్ని లక్షల మందిలో చొక్కాలు వేసుకోకుండా ఒక పక్కన ఓ నలుగురు నేల మీద కూచుని ఏవో మంత్రాలు వల్లిస్తూ ఉంటే అది కూడా టీవీ లో కనపడి "యురేకా. తెలిసెన్. శంఖుస్థాపన జరుగు ఇచ్చటనే అయి ఉండనోపు" అని కనిపెట్టేశాను. "నీ మొహం. అక్కడ కనపడటంలే వాళ్ళ ఎదురుగుండా ఒక చిన్న గొయ్యి, పక్కనే అగ్నిహోత్రమూనూ. అంచేత వాళ్ళు నిజమైన బ్రాహ్మలే" అని తన ప్రగాఢమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చి జన్మలో మొదటి సారిగా నా అభిప్రాయాన్ని సమర్ధించింది మా క్వీన్ విక్టోరియా. మరు క్షణమే "ఈ చదరపు ఆకారంలో ఉన్న గొయ్యి ఇంత చిన్నది గా ఉన్నదే. మరి ప్రధాని మోడీ గారు అందులో పడుదురా? అనే అనుమానం నాకు వచ్చింది. ఇక్కడ "పడుదురా" అంటే ఠపీ మని అందులో దూకుదురా, క్రిందకి గెంతుదురా" అని కాదు అనియూ "పడుదురా?" అనగా ఆయన సైజు కన్నా సదరు గొయ్యి కొలతలు మరీ చిన్నవిగా ఉన్నవి గదా, అందులోకి ప్రధాని సంపూర్తిగా దిగి శంఖుస్థాపన ఎటుల చెయ్యగలరూ?" అనే అర్థం లో ఆ మాట వాడబడింది అని గమనించ ప్రార్థన.
నా ఆలోచనలు తెగే లోగానే సదరు మోడీ గారు అక్కడికి వచ్చుటా, వేద మంత్ర ఘోష లో వాస్తు యంత్రాన్ని, ఇతర సామగ్రినీ ఆ పవిత్రమైన గోతిలో నిక్షేపించి మ.మ వేసి ...అనగా "మన మట్టి" గుప్పెడు వేసి, మ.నీ...అనగా ...పేకేజీ తాలూకు డబ్బు కానే కాదు..మ. నీ అనగా "మన నీరు" దోసెడు తర్పణం వదిలి, గోతిలో దిగే ప్రయత్నం ఏ మాత్రమూ చెయ్యకుండానే శంఖుస్థాపన కార్యక్రమం పూర్తి చేసి నాకున్న పరిమితమైన పూజా శాస్త్ర పరిజ్ఞానాన్నీ కూడా పూర్తిగా వమ్ము చేశారు. ఎందుకంటే నాకు తెలిసీ శంఖు స్థాపన అంటే నాగలి పట్టి దున్నడం, గడ్డపార పాతి పైన కొబ్బరి కాయ కొట్టి ఆ నీళ్ళు క్రిందకి పారి భూమి లోకి ఇంకి, భూదేవతకి తవ్వడం ద్వారా కలిగిన బాధకి ఉపశమనం కలిగించి ప్రసన్నం చేసుకుని, అప్పుడు తగిన కొలతలు ఉన్న గొయ్యి తవ్వి, సతీ సమేతంగా అందులో అడుగు పెట్టి, భక్తి తో శంఖువుని పెట్టాలి...ఇది అతిక్లుప్తంగా ఒక పామరుడి గా నాకు తెలిసిన విషయం. ఇక దానికి సంబంధించిన పూజలు, నవగ్రహ హోమాలు, గోదానాలు వగైరాలు చాలానే ఉన్నాయి. కానీ అదేమిటో ఈ అమరావతి శంఖుస్థాపన అటు భూమి పూజా, ఇటు శంఖు స్థాపనా కాకుండా అత్యాధునికంగా జరిగింది అనిపించింది. అమెరికాలో "కస్టమైజ్డ్ పెళ్లి" లాగా జరిగిన ఈ వేడుకని డజన్ల కొద్దీ టీవీ చానెళ్ళ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది జనం చూసి ఆనందించారు....మాతో సహా..
శంఖు స్థాపన తంతుల మీద నా గోడు విని "నీ మొహం. నువ్వు చెప్పినవన్నీ బాబు గారు రెండు నెలల క్రితమే తుళ్ళూరు లో మందడం గ్రామం లో చేసేసారుగా. ఎవరైతే మటుకు ఎన్ని సార్లు గోతు లోకి దిగుతారేమిటీ?" ఈ మాట మా క్వీన్ విక్టోరియా అనగానే "హా, హా.... భూమి పూజ పేరు చెప్పి అప్పుడెప్పుడో శంఖు స్థాపన చేసేసి, ఇప్పుడు మనల్ని మామూలు గోతులోకి దింపడానికి కదా ఈ చంద్ర బాబు వందల కోట్ల తో ఈ కార్యక్రమం తలపెట్టాడు అని కనిపెట్టి, జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ వాళ్ళు మూకుమ్మడిగా అందరూ దీన్ని బాయ్ కాట్ చెయ్యడం ఒక కారణమూ, అమరావతి ఆంధ్రుల రాజధాని కదా, గుజరాతీ వాడు గోతు లోకి ఎందుకు దిగాలీ అని మోడీ గారూ కోప్పడడం మరో కారణమూ కాబట్టి ఏదో శాస్త్రానికి ఓ చిన్న గొయ్యి, సింగపూర్ లో ప్రత్యేకంగా పవిత్రంగా తయారు చేయించిన రాగి వాస్తు యంత్రమూ, పూజా పునస్కారాలూ చేయించి, ఘనంగా ప్రపంచ దేశాలు అబ్బురపడే విధంగా ఈ శంఖు స్థాపన మహోత్సవాలు నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయమే.
అంతకు ముందే జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రైతు వందనం అని ఓ కొత్త గేయం రాయించి దానికి నృత్యం చేయించారు. నృత్యం బావుంది కానీ అందులో కూడా "తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవరు?" అనే శ్రీశ్రీ గారి చరణం తో మొదలు పెట్టి వారిని అమరావతికి భూములిచ్చిన రైతులతో పోల్చడం అసంబద్ధం అనిపించింది. ఎందుకంటే తాజ్ మహల్ ఒక సమాధి. గతించిన జ్ఞాపకాలకి గుర్తుగా కట్టుకున్న గోరీ. కానీ ఈ అమరావతి ఊహలలో రూపొందుకుంటున్న ఆశా సౌధం. ఉజ్జ్వల భవిష్యత్తుకి సోపానం. పైగా ఆ రాళ్ళెత్తిన కూలీల చేతులు షాజహాన్ నరికించేశాడు అని చరిత్ర చెప్తోంది. కాగా ఈ

అమరావతి నిర్మాతలు రైతులకి అభివందనం చేస్తున్నారు. ఇందులో నా అభిప్రాయం తప్పు అయితే మన్నించండి. నాకు అంత కవి హృదయం లేదు. ఏం చెయ్యనూ? మహాకవి గారి కవితని తప్పుగా వాడుకోవడం ఇది మరో సారి.


ఏది ఏమైతేనేం శాతవాహనుల, ఇక్ష్వాకుల కాలం లో మూడో శతాబ్దిలోనూ, ఆ తరువాతి కాలం లోనూ ఎలా జరిగిందో, తరువాత పునర్నిర్మాణ సమయాలలో ఏయే రాజులు ఏం చేశారో తెలియదు కానీ, చంద్రబాబు నాయుడు గారు మటుకు అమరావతీ నగర నిర్మాతగా మకుటం లేని మహారాజులా చరిత్ర లో నిలిచి పోతారు. ఏదో అర్జంటుగా రాజధాని నిర్మించేద్దాంలే అనుకోకుండా కష్టమైనా సరే, ఒక దూర దృష్టి తో చేసిన ఈ మహా సంకల్పం ఖచ్చితంగా మెచ్చుకోవాలి. ఎందుకో నాకు అనిపిస్తున్నది ఏమిటంటే అందులో భాగంగా నిర్మించే బయో టెక్ నగర్, ఐటీ నగర్, న్యాయ నగర్ మొదలైన తొమ్మిది నగరాలలోనూ ఒక సాంస్కృతిక నగరం పేరుకి ఉంది కానీ బహుశా అది సవితి తల్లి ప్రేమ లాంటిదే. దానికి తగిన ప్రాముఖ్యత ఇస్తే గిస్తే మిగిలిన మూడు కులాల వారికీ ..అంటే రాజకీయ కులం, వ్యాపార కులం, ఉద్యోగ కులాల వారికి సేవ చేస్తూ సాంస్కృతిక కళా కారుల కులం వారు పబ్బం గడుపుకుంటారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఉన్నప్పుడు మద్రాసుకీ, తరవాత హైదరాబాద్ కీ వలస పోయిన వారు పొట్ట చేత పట్టుకుని అమరావతి కి వెళ్లి ఎప్పటి లాగానే అవస్త పడతారు. గొప్ప వాళ్ళ "కలా పోసన" పేరిట వారి మోచేతి నీళ్ళతో బతకడమే కానీ నిజమైన కళా పోషణ తో అన్ని రకాల నాట్య కళా కారులు, సంగీత విద్వాంసులు, సాహితీవేత్తలు, లలిత కళా నిష్ణాతులూ మొదలైన వారు ఒక మహత్తర సాంస్కృతిక వాతావరణంలో సగర్వంగా ఆర్థికంగా ఎదిగే అవకాశాలు మటుకు కనుచూపు మేరలో లేవు. రైతులకి ఎలాగూ అమరావతిలో ఎక్కడా చోటు ఉండే అవకాశమే లేదు. టూకీగా చెప్పాలంటే, అమెరికా, సింగపూర్, చైనా లాంటి ఎటువంటి విదేశం మీదా ఆధారపడని వృత్తి వ్యాపకాలలో ఉన్న వారికి జీవితం తెలుగు పంతులు గారి లాగా ఎక్కడ వేసిన గొంగళీ లాగ అక్కడే ఉంటుంది. అమరావతి దిశా నిర్దేశం, ముందు చూపు విదేశాల వేపే.

మళ్ళీ వచ్చే ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి గారు పరిపాలన లోకి వస్తే గిస్తే అప్పటికి సగం సగం నిర్మాణం అవుతున్న అమరావతి పునాదులని కూకటి వేళ్ళతో పెకిలించే ప్రయత్నం చేసి తను తీసిన గోతుల్లో తనే దిగి మరో శంఖు స్థాపన చేస్తారేమో తెలియదు. తాము తీసిన గోతిలో తామే పడే అనుభవం కాంగ్రెస్ వాళ్లకి క్రిందటి సారి ఎన్నికలలో అప్పుడే వచ్చేసింది కదా! మొత్తానికి ఆంధ్ర ప్రదేశ్ కొత్త రాజధాని అస్మదీయ ధనిక వర్గాలకి కలకాలం రాజ్యాధికారం నిలబెట్టే "పసిడి అమరావతి" గానూ, తస్మదీయులకి "భ్రమరావతి" గా మిగిలిపోతుందా అనేది వేచి చూడాలి.

❖❖❖❖❖



# శ్రద్ధాంజలి




ఇమ్మడి రాధాక్రిష్ణ మూర్తి గారి దివ్య పాదముల చెంతనొక పదపుష్ప మాల: క
మ్మ ని చిరు నవ్వు వారి వదనమున సదా సెమ్మదితో నర్తించె; వారి పి
డికిలంత హ్రుదయములో ఆకాశ వాకిలంత ఆపేక్ష అందగించె; వి
రామమెరుగక రామ భజనతో వారి మది భక్తి పరవశమయ్యె; సు
ధా మాధుర్య భరిత హరి గానమె వారి కి సదా విందయ్యె; అమ్మ
క్రు పా వీక్షణములె వారి ఇంటి దీపములయ్యె; శ్రీ క్రు
ష్ణ భగవానుని పూజలె వారింటి పెన్నిధులయ్యె;
మూర్తి మంతమగు తేజో భక్తి సంపదలే వారి కుటుంబ కీ
ర్తి కిరీటాలకు మూలధనము; ఇక వారి దివ్య స్మ్రుతియే మనకు చిరు దీపము.

కన్నీటి వీడుకోలు

శ్రీమతి ఉషాశ్రీదేవి శ్రీధర

❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ

